ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Districts

సంపుటి - 02 సంచిక -202 | పేజీలు - 8 వెల - 03/- | శుక్రవారం 31 అక్టోబర్ 2025


**పాత్రికేయులు కావలెను**

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న ప్రజా రిపబ్లిక్ తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

# తుపాను నష్టం 5,265 కోట్లు

- తుపాను నష్టం రూ.5,265 కోట్లు
- వ్యవసాయ రంగానికి రూ.829 కోట్లు
- ఆర్అండ్‌బీకి రూ.2,079 కోట్ల మేర నష్టం
- ముందస్తు చర్యలతో నష్టాన్ని నివారించాం
- సకాలంలో విద్యుత్ పునరుద్ధరించాం
- సమన్వయంతో పనిచేయడంతో తప్పిన ముప్పు
- అధికారులతో సమీక్షించిన సిఎం చంద్రబాబు



అమరావతి, **అక్టోబర్-30 రిపబ్లిక్ న్యూస్:-** 'మొంథా' తుపాను వల్ల రాష్ట్రానికి రూ.5,265 కోట్ల మేర నష్టం వాటిల్లిందని ప్రాథమికంగా అంచనా వేసినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. మొంథా తుపాను బీభత్సాన్ని ముందుగానే అంచనా వేశామని, అందుకే నష్టం తగ్గిందన్నారు. వ్యవసాయ రంగానికి రూ.829 కోట్లు, ఆర్అండ్‌బీకి రూ.2,079 కోట్ల మేర నష్టం వాటిల్లిందని చెప్పారు. తుపాను వల్ల ఎవరూ ప్రాణాలు కోల్పోలేదన్న ఆయన.. 120 పశువులు మృత్యువాత పడినట్లు పేర్కొన్నారు. నీటిపారుదల శాఖకు సంబంధించి ఈసారి నష్టం తక్కువే ఉందన్నారు. తుపాను నష్టంపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. నష్టం వివరాలను అధికారులు ఆయనకు వివరించారు.

మిగతా 2లో.



## రికార్డ్ చేజింగ్ తో
# వరల్డ్ కప్ ఫైనల్లోకి

- మహిళల ప్రపంచకప్ సెమీస్‌లో ఆస్ట్రేలియాపై భారత్ ఘన విజయం
- చరిత్రలోనే అత్యధిక స్కోరు ఛేదించి ఫైనల్‌కు చేరిన టీమిండియా
- అజేయ సెంచరీతో జట్టును గెలిపించిన జెమీమా రోడ్రిగ్స్
- మూడోసారి ప్రపంచకప్ ఫైనల్లో అడుగుపెట్టిన భారత మహిళల జట్టు

న్యూఢిల్లీ, **అక్టోబర్-30 రిపబ్లిక్ న్యూస్:-** మహిళల వన్డే ప్రపంచకప్ చరిత్రలో టీమిండియా అద్భుతం సృష్టించింది. అసాధ్యమనుకున్న లక్ష్యాన్ని సుసాధ్యం చేస్తూ, డిఫెండింగ్ ఛాంపియన్ ఆస్ట్రేలియాను చిత్తు చేసి ఫైనల్లోకి అడుగుపెట్టింది. నవీ ముంబైలోని డీవై పాటిల్ స్టేడియం వేదికగా గురువారం జరిగిన సెమీఫైనల్‌లో ఆస్ట్రేలియాపై 5 వికెట్ల తేడాతో భారత్ చారిత్రక విజయం సాధించింది.

మిగతా 2లో.

## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా
# జస్టిస్ సూర్యకాంత్
### రాష్ట్రపతి నోటిఫికేషన్ విడుదల



న్యూఢిల్లీ, **అక్టోబర్-30 రిపబ్లిక్ న్యూస్:-** :సుప్రీంకోర్టు 53వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గురువారం నోటిఫికేషన్ విడుదల చేశారు. నవంబర్ 24వ తేదీన జస్టిస్ సూర్యకాంత్ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టనున్నారు.

మిగతా 2లో.

# పొలాల్లోకి డిప్యూటీ సిఎం
### కృష్ణాజిల్లా అవనిగడ్డలో పర్యటించిన డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్

- 46 వేల హెక్టార్లలో వరికి నష్టం కలిగింది
- 14 వేల హెక్టార్లలో దెబ్బతిన్న ఉద్యాన పంటలు
- బాధిత రైతులతో మాట్లాడి భరోసా ఇచ్చిన పవన్ కళ్యాణ్



విజయవాడ, **అక్టోబర్-30 రిపబ్లిక్ న్యూస్:-** ముందస్తుగా తీసుకున్న చర్యలతో తుఫాన్ నష్ట నివారణ కొంత వరకు తగ్గించగలిగామని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ముందు చూపు కారణంగా చాలా జాగ్రత్తలు తీసుకున్నామని చెప్పారు. ప్రజలకు ఎలర్ట్ మెసేజ్‌లు కూడా పంపామని.. పంచాయతీరాజ్ శాఖ పరిధిలో బాగా నష్టం జరిగిందని వెల్లడించారు. అన్ని జిల్లాల కలెక్టర్‌లు, ప్రభుత్వ యంత్రాంగం బాగా పని చేసిందని కొనియాడారు. కృష్ణా జిల్లాలోని అవనిగడ్డ నియోజకవర్గంలో మొంథా తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటించారు.

మిగతా 2లో.

# రైతులకు తోడుగా నిలబడాలి
### పార్టీ నేతలకు జగన్ పిలుపు

- -తుఫాన్‌తో వరిపంటకు తీవ్ర నష్టం
- పైరు పొట్ట దశలో ఉండగా తుఫాను దెబ్బ
- - 15 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి





# యువతకు ఉద్యోగాల గేట్‌వేగా 'నైపుణ్యం' పోర్టల్

- ప్రతి నెల జాబ్ మేళాలు: ముఖ్యమంత్రి చంద్రబాబు
- నైపుణ్యాభివృద్ధితో పాటు ఉన్నత విద్యకు సహకారం
- ఆర్టీఐహెచ్‌తో విద్యార్థుల ఆవిష్కరణల అనుసంధానం
- నైపుణ్యాభివృద్ధి శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

# తిరుమల కల్తీ నెయ్యి కేసు
### చిన్న అప్పన్న రిమాండ్ రిపోర్టులో కీలక విషయాలు

తిరుమల, **అక్టోబర్-30 రిపబ్లిక్ న్యూస్:-** తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి కేసు కీలక మలుపు తిరిగింది. కల్తీ నెయ్యి సరఫరా వెనుక భారీ కుట్ర ఉన్నట్లు సిట్ అధికారులు గుర్తించారు. నాటి ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి సన్నిహితుడు చిన్నఅప్పన్న అరెస్టుతో కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయి. ఈ మేరకు అప్పన్న రిమాండ్ రిపోర్టులో కుట్ర కోణాలను సిట్ ప్రస్తావించింది. 2022 తితిదే కొనుగోళ్ల విభాగం జీఎంను అప్పన్న సంప్రదించారు. నెయ్యి సరఫరా చేసే భోలేబాబా డెయిరీ యాజమాన్యానికి ఫోన్ చేశారు.

మిగతా 2లో.





# రైతులకు వేదన మిగిల్చిన తుఫాన్

- అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి
- విద్యుత్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలి
- వివరాలు ఎప్పటికప్పుడు మంత్రులకు చేరవేయాలి
- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సిఎం రేవంత్ రెడ్డి
- నేడు వరంగల్,లో సిఎం పర్యటన

హైదరాబాద్, **అక్టోబర్-30 రిపబ్లిక్ న్యూస్:-** ఇది వరి కోతల కాలం..కానీ అనుకోని ఉపద్రవం రైతులకు ఆవేదన మిగులుస్తోందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. అధికారుల అందరి సెలవులు రద్దు చేసి క్షేత్రస్థాయిలో పర్యటించేలా చూడాలని కలెక్టర్లకు ఆదేశించారు. ఈదురు గాలులతో విద్యుత్ అంతరాయం కలగకుండా విద్యుత్ శాఖ అప్రమత్తంగా ఉండాలన్నారు. మొంథా తుపాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లు, అధికారులతో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

మిగతా 2లో.

# నేడు తెలంగాణకేబినేట్ విస్తరణ
### అజారుద్దీన్ కోసం ప్రత్యేకం రాజ్‌భవన్ దర్బార్ హాలులో ఏర్పాట్లు

హైదరాబాద్, **అక్టోబర్-30 రిపబ్లిక్ న్యూస్:-** : తెలంగాణ మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం ఖరారైంది. శుక్రవారం మధ్యాహ్నం 12:15 గంటలకు కొత్త మంత్రిగా అజారుద్దీన్ ప్రమాణస్వీకారం చేయనున్నారు. రాజ్‌భవన్‌లో కేబినెట్ మంత్రిగా కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ క్రికెటర్ అజారుద్దీన్ ఒక్కరే ప్రమాణ స్వీకారం చేస్తారు. ఈ క్రమంలో ప్రభుత్వం ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లను ముమ్మరం చేసింది. ప్రమాణస్వీకారోత్సవం జరిగే రాజ్‌భవన్ దర్బార్ హాల్‌ను ప్రోటోకాల్ అధికారులు పరిశీలించారు. మంత్రి ప్రమాణ స్వీకారానికి సీటింగ్ తదితర ఏర్పాట్లను అధికారులు పరిశీలించారు.

మిగతా 2లో.



# తుపాను నష్టం 5,265 కోట్లు

(మొదటి పేజీ తరువాయి)
అనంతరం చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ.. ప్రతి కుటుంబాన్ని, ఇంటినీ జియోట్యాగింగ్ చేయగలిగాం. తుపాను వల్ల మారుతున్న పరిణామాలకు తగ్గట్లుగా నిర్ణయాలు తీసుకున్నాం. గతంలో విద్యుత్ సరఫరా ఆగితే 10 గంటల వరకు వచ్చేది కాదు. ప్రస్తుతం విద్యుత్ సరఫరా ఆగినా 3 గంటల్లోనే పునరుద్ధరణ జరిగింది. అధికారులు అందరూ నిబద్ధతతో పని చేశారు. చాలా సంతోషంగా ఉందన్నారు. . ఓ వైపు వర్షం పడుతున్నా.. కూలిన చెట్లను ఎప్పటికప్పుడు తొలగించి ఇబ్బందులు లేకుండా చేశారు. గతంలో చెట్లు కూలితే.. తొలగించేందుకు వారం పట్టేది. ప్రకృతి విపత్తులను ఎవరూ ఆపలేరు.. ముందస్తు చర్యల వల్ల నష్టాన్ని తగ్గించవచ్చని చంద్రబాబు తెలిపారు. మొంథా తుఫాన్ మనతో దాగుడుమూతలు ఆడి.. సమస్యలు సృష్టించిందని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. అయితే టెక్నాలజీ సాయంతో ఈ తుపాన్ నష్టాన్ని తగ్గించామని ఆయన చెప్పారు. అంతర్వేది వద్ద తీరం దాటడంతో రాష్ట్రంలో భారీ వర్షాలు కురిశాయన్నారు. శాటిలైట్ ఇమేజ్‌ల ఆధారంగా తుపాన్ పరిస్థితిని అంచనా వేశామన్నారు. అంతర్వేది వద్ద తీరం దాటి రాష్ట్రంలో భారీ వర్షాలు కురిశాయని చెప్పారు.అయితే కాకినాడలో ఈ తుపాన్ క్రాస్ చేస్తుందని అనుకున్నామని.. కానీ చివరకు నరసాపురం వద్ద తీరం దాటిందని సీఎం చంద్రబాబు వివరించారు. వారం రోజుల్లోనే పరిస్థితులను చక్కదిద్దామన్నారు. అన్ని శాఖల సమన్వయంతో పని చేశామని.. అయితే అనుకున్న చోట కాకుండా వేరే ప్రాంతాల్లో వర్షాలు కురిశాయని వివరించారు. ఈ తుపాన్ తీరం దాటినా.. తెలంగాణలో వర్షాలు అధికంగా కురిశాయని తెలిపారు. గతంలో బుడమేరు వరదను సైతం ఎదుర్కొన్నామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.

భారీ వర్షాల కారణంగా ఎక్కడా విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చేశామన్నారు. విపత్తుల సమయంలో అన్నింటినీ సరిచేశామని చెప్పారు. ఇక గ్రామ, వార్డు సచివాలయాలను యాక్టివ్ చేశామన్నారు. నెల్లూరు, ప్రకాశం జిల్లాలో అధికంగా వర్షాలు పడ్డాయని తెలిపారు. వర్షాల వల్ల వరదలు వచ్చాయని.. పులిచింతల వద్ద భారీగా వరద నీరు వచ్చి చేరిందని వివరించారు. పంట నష్టంపై నివేదిక అందజేయాలని అధికారులను సీఎం చంద్రబాబు కోరారు. ఐదు రోజుల్లో పంట నష్టంపై నివేదిక అందజేయాలని ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. ఈ తుపాన్ కారణంగా.. వరి, మొక్కజొన్న, పత్తి, అరటి, ఉద్యాన పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిన సంగతి తెలిసిందే.

# రైతుల కోసం రంగంలోకి ఉప ముఖ్యమంత్రి

(మొదటి పేజీ తరువాయి)
కోడూరు మండలం కృష్ణాపురం గ్రామంలో పర్యటించారు. 'మొంథా' తుపాను ప్రభావంతో దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించారు. రైతులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ప్రభుత్వం అండగా ఉంటుందని వారికి హామీ ఇచ్చారు. ఆయన వెంట ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కూడా ఉన్నారు. అలాగే పంట నష్టపోయిన రైతులను పరామర్శించారు. మొంథా తుపాను ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా పంట నష్టంపై ఏర్పాటు చేసిన ఫొటో ప్రదర్శనను తిలకించారు. అనంతరం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... మొంథా తుపాను ప్రభావంతో 46 వేల హెక్టార్లలో వరి, 14 వేల హెక్టార్లలో ఉద్యానవన



పంటలు దెబ్బ తిన్నాయని వెల్లడించారు. చెట్టు మీద పడి కోయ సుబ్బారావు అనే వ్యక్తి చనిపోవడం బాధాకరమన్నారు. తుపాను ప్రభావిత ప్రాంతాల ప్రజలకు బియ్యం ఉచితంగా ఇస్తున్నామని తెలిపారు. పునరావాస కేంద్రాల్లో అన్ని సదుపాయాలు కల్పించామని అన్నారు. ఇళ్లకు వెళ్లే సమయంలో కూడా ఒక్కో కుటుంబానికి మూడు వేల రూపాయలు ఇస్తున్నామని చెప్పారు. డ్రైన్ల పూడికతీతల ద్వారా నీరు నిల్వ లేకుండా చేశామన్నారు. ముందస్తుగా తీసుకున్న చర్యల వల్ల నేడు నష్టం చాలా వరకు తగ్గిందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఆక్వా రైతుల ఇబ్బందులు తన దృష్టికి వచ్చాయని.. సీఎం చంద్రబాబుతో మాట్లాడి పరిష్కారం కోసం కృషి చేస్తామని స్పష్టం చేశారు. గ్రామాల్లో రోడ్లు పాడైతే యుద్ధ ప్రాతిపదికన పనులు చేస్తామన్నారు. రెండు రోజుల్లో మొత్తం చెత్తను క్లీన్ చేసేలా వేలాది మంది సిబ్బంది పని చేస్తున్నారని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

# రైతులకు తోడుగా నిలబడాలి

### పార్టీ నేతలకు జగన్ పిలుపు

అమరావతి, **అక్టోబర్-30 రిపబ్లిక్ న్యూస్:-**
తుపాను కారణంగా పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని.. ముఖ్యంగా వరి రైతులు తీవ్రంగా నష్టపోయారని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. మోంథా తుపాను నేపథ్యంలో పార్టీ నేతలతో వైఎస్ జగన్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తుపాను ప్రభావంపై పార్టీ నేతలతో చర్చించారు. పైరు పొట్ట దశలో ఉన్నప్పుడు తుపాను దెబ్బపడింది. దీనివల్ల దిగుబడులు బాగా దెబ్బతింటాయి. నేలకొరిగిన పంట తిరిగి నిలబడ్డం కష్టమయ్యే పరిస్థితి.
దాదాపు 25 జిల్లాల్లో ప్రభావం చూపింది. ఉన్న సమాచారం ప్రకారం 15 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. 11 లక్షల ఎకరాల్లో వరి పంటకు నష్టం దాటిల్లింది. 1.14 లక్షల ఎకరాల్లో పత్తి, 1.15 లక్షల ఎకరాల్లో వేరు శనగ, 2 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న, 1.9 లక్షల ఎకరాల్లో హార్టికల్చర్ పంటలు దెబ్బతిన్నాయి. పార్టీ పరంగా రైతులకు తోడుగా నిలబడాలని వైఎస్ జగన్ పిలుపునిచ్చారు. మన ప్రభుత్వంలో ఆర్బీకేల వ్యవస్థ అప్రమత్తంగా ఉండేది. ప్రతి పంటకూ ఇ-క్రాప్ చేసే వాళ్లం. గ్రామ సచివాలయాలు, ఆర్బీకేలు సమన్వయం తో గట్టిగా పనిచేసేది. ఉచిత పంటలబీమాతో రైతులకు భరోసా ఉండేది. 80 లక్షల మంది రైతులు ఉచిత పంటల బీమా అందుబాటులో ఉండేది. 70 లక్షల ఎకరాల పంట బీమా పరిధిలో ఉండేది. ఇవాళ ప్రీమియం కట్టిన రైతులు 19 లక్షలమందికి మాత్రమే బీమా అందుబాటులో ఉంది. మిగిలిన రైతుల పరిస్థితి ఏం కావాలి. ఇలాంటి పరిస్థితుల్లో రైతులకు మనం అండగా ఉండాలన్నారు. 16 నెలల్లో అల్పపీడనలు, వాయుగుండాలు, తుపాన్లు కారణంగా 16 వచ్చాయి. ఎంతమందికి రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ అందింది, నష్టపోయిన రైతులను ఎంతమందిని ఆదుకున్నారు చూస్తే.. గుండుసున్నాయే కనిపిస్తుంది. ఏ రైతునూ ఆదుకున్న పరిస్థితి లేదు. ఇ-క్రాప్ అందించిన పరిస్థితి కూడా లేదు. వాళ్లు వేసిన అరకొర లెక్కల ప్రకారమే 5.5 లక్షలమంది రైతులకు రూ.600 కోట్లు పెండింగ్‌లో పెట్టారు. మిర్చికి క్వింటాలుకు రూ.11,781కి కొనుగోలు చేస్తామన్నారు ఒక్క రూపాయికూడా రైతుకు ఇవ్వలేదు. పొగాకును కొనుగోలు చేస్తామ న్నారు దిక్కూ మొక్కూ లేదు. మామిడిని కిలో రూ.12లకు కొనుగోలు చేస్తామన్నారు. ఒక్క రైతుకూ మంచి చేయలేదు. తర్వాత హెక్టారుకు రూ.50వేలు ఇస్తామన్నారు. అదికూడా ఇచ్చిన పాపాన పోలేదని జగన్ విమర్శించారు.


# యువతకు ఉద్యోగాల గేట్‌వేగా 'నైపుణ్యం' పోర్టల్

## నైపుణ్యాభివృద్ధి శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

అమరావతి, **అక్టోబర్-30 రిపబ్లిక్ న్యూస్:-**
యువతకు నైపుణ్య శిక్షణ ఇస్తూనే, వారి ఉన్నత విద్యకు ప్రభుత్వం సహకరిస్తుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం ఎదురుచూసే వారి కోసం రూపొందించిన 'నైపుణ్యం' పోర్టల్ ఉద్యోగాల గేట్‌వేగా ఉండాలని అధికారులకు సూచించారు. 2029 నాటికి 20 లక్షలు ఉద్యోగాలు అందించాలన్న ప్రభుత్వ సంకల్పాన్ని సాకారం చేసేలా అధికారులు కృషి చేయాలని ముఖ్యమంత్రి అన్నారు.
ఇకపై ప్రతీ నెలా, ప్రతీ నియోజకవర్గంలో జాబ్ మేళాలు నిర్వహించాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. నవంబర్‌లో జరిగే భాగస్వామ్య సదస్సులోగా 'నైపుణ్యం' పోర్టల్‌ను ప్రారంభించి అందుబాటులోకి తీసుకురావాలని ఆయన సూచించారు. నైపుణ్యాభివృద్ధి శిక్షణ పొందిన వారికి ఇక నుంచి అధికారికంగా ధ్రువపత్రాలు జారీ చేయాలని అన్నారు.
గురువారం సచివాలయంలో నైపుణ్యాభివృద్ధి శిక్షణపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. మానవ వనరుల అభివృద్ధి శాఖా మంత్రి నారా లోకేష్‌తో పాటు ఆ శాఖ ఉన్నతాధికారులు సమీక్షకు హాజరయ్యారు. నైపుణ్యం పోర్టల్, జాబ్ డ్యాష్ బోర్డ్, వివిధ కోర్సులు, ఉద్యోగావకాశాలు తదితర అంశాల గురించి సమీక్షలో చర్చించారు.

### క్లస్టర్ల ఆధారంగా నైపుణ్య శిక్షణ : లోకేశ్

క్లస్టర్ బేస్డ్ అప్రోచ్ ద్వారా నైపుణ్యాలను పెంచేలా ప్రయత్నిస్తున్నామని, స్పేస్, ఆక్వా, క్వాంటం లాంటి రంగాల్లో సంస్థలు, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్య శిక్షణ అందించేలా కార్యాచరణ చేపట్టినట్టు మంత్రి లోకేశ్ ముఖ్యమంత్రికి తెలిపారు. మొత్తం 15 క్లస్టర్ల ద్వారా పరిశ్రమలకు మానవ వనరులను అందించాలన్న లక్ష్యంతో పని చేస్తున్నామని ముఖ్యమంత్రికి వివరించారు. ఈ విధానంపై ఆస్ట్రేలియాలో అధ్యయనం చేసి అమలు



చేస్తున్నామన్నారు. దేశ విదేశాల్లో ఉద్యోగాలు ఎక్కడ లభిస్తున్నాయో అందరికీ తెలిసేలా నైపుణ్య పోర్టల్ అభివృద్ధి చేయడమే కాకుండా నైపుణ్య కల్పనలో దేశ, విదేశాలకు చెందిన సంస్థలను సంప్రదించాలని అధికారులకు ముఖ్యమంత్రి నిర్దేశించారు.
విశ్వవిద్యాలయాలు, జాతీయ-అంతర్జాతీయ విద్యా సంస్థలతో భాగస్వామ్యాలు ఏర్పాటు చేసుకుంటే ఎక్కువ ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. ప్రభుత్వం నుంచి ఏ లబ్ధి పొందకుండా నిరుద్యోగులుగా ఉన్నవారికి ప్రయోజనం చేకూర్చేలా 'నైపుణ్యం' పోర్టల్‌ను తీర్చిదిద్దాలన్నారు. అభ్యర్థులు ఏ రంగంలో తమకు ఉద్యోగం, ఉపాధి కావాలో ఆ అవకాశాన్ని పొందేలే వివరాలు పోర్టల్‌లో పొందుపరచాలని ముఖ్యమంత్రి సూచించారు.

### అన్ని శాఖలు, విభాగాల డేటా అనుసంధానం

ఇప్పటివరకు రాష్ట్రంలో నిర్వహించిన జాబ్ మేళాల ద్వారా 1,44,000 మందికి ఉద్యోగాలు లభించాయని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. నైపుణ్యం పోర్టల్ నుంచి ఏఐ ద్వారా అభ్యర్థులు తమ రెజ్యూమ్‌ను రూపొందించుకునే వెసులుబాటు కల్పించినట్టు వెల్లడించారు. వాట్సప్ ద్వారా ఉద్యోగావకాశాల గురించి సమాచారం ఎప్పటికప్పుడు అందిస్తామని చెప్పారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించి అన్ని శాఖలు, విభాగాల డేటా బేస్‌ను సమీకృతం చేసి నిజమైన నిరుద్యోగులను గుర్తిస్తున్నామని అధికారులు వివరించారు.
ఎక్కడ, ఏ రంగంలో శిక్షణ అందిస్తున్నాం, జాబ్ మేళాలు ఏ ప్రాంతంలో నిర్వహిస్తున్నాం, ఏయే సంస్థల్లో ఎలాంటి ఉద్యోగ ఖాళీలు ఉన్నాయనే దానిపై పోర్టల్ నుంచి అభ్యర్థులకు సమాచారం అందేలా తీర్చిదిద్దామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ఉద్యోగార్థులు ఇంటర్వ్యూలకు సిద్ధమయ్యేలా ఏఐ సిమ్యులేటర్ సైతం నైపుణ్యం పోర్టల్‌లో అందుబాటులో ఉందన్నారు.

### విదేశీ భాషల్ని నేర్చుకునేలా శిక్షణ

'పోర్టల్‌లో ఐటీఐలు, పాలిటెక్నిక్‌లు, ఇంజినీరింగ్ కళాశాలలు, యూనివర్సిటీలు, వివిధ విద్యా సంస్థలతో పరిశ్రమలు, సంస్థలను అనుసంధానించాలి. విద్యా సంస్థలకు ఫ్యూచర్ ట్రెండ్స్ తెలిసేలా చేయాలి. ప్లేస్మెంట్ వివరాలనూ ట్రాకింగ్ చేసేలా ఉండాలి. స్కిల్ టెస్టింగ్‌కు కూడా అవకాశం కల్పించాలి. పాఠశాల స్థాయిలో విద్యార్థుల నూతన ఆవిష్కరణలను మరింత ఉన్నతీకరించేలా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌తో అనుసంధానించాలి. విదేశాల్లో ఉద్యాగావకాశాలు సులభంగా పొందేందుకు వీలుగా ఆయా దేశాల స్థానిక భాషలను నేర్చుకునేలా శిక్షణ అందించాలి. ఏపీ ఎన్ఆర్టీ ద్వారా ఉద్యోగ సమాచారం పొందేలా చూడాలి. నైపుణ్యం పోర్టల్ ద్వారా ఏపీలో యువత అందరికీ ఏ రంగంలో నైపుణ్యం కావాలో దానికి సంబంధించిన శిక్షణ, ప్రస్తుతమున్న సామర్థ్యాన్ని మెరుగుపరుచుకునేలా పునఃశిక్షణ, ఉత్తమ శిక్షణ అందించాలి' అని ముఖ్యమంత్రి అధికారులకు నిర్దేశించారు.

# రైతులకు వేదన మిగిల్చిన తుఫాన్

(మొదటి పేజీ తరువాయి)
వివిధ జిల్లాల్లో కురిసిన వర్షాలు, జరిగిన నష్టాన్ని జిల్లా కలెక్టర్లు సీఎంకు వివరించారు. దెబ్బతిన్న పంటలు, రహదారులకు సంబంధించిన ప్రాథమిక వివరాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.కేంద్ర ప్రభుత్వం నుంచి పొందే వరదసాయం అంశాలపై అధికారులతో సీఎం చర్చించారు. శుక్రవారం వరంగల్, హుస్నాబాద్ ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహిస్తానని సీఎం రేవంత్ తెలిపారు. వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో ఇవాళ్టి వరంగల్ పర్యటనను వాయిదా వేసుకున్నట్లు చెప్పారు. తుపాను ప్రభావిత జిల్లాల ఇన్‌ఛార్జ్ మంత్రులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలన్నారు. బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని.. దానికి అవసరమైన అన్ని ప్రణాళికలను సిద్ధం చేస్తున్నామని సీఎం తెలిపారు. మొంథా తుఫాన్ ప్రభావంతో రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. 16 జిల్లాలపై తుఫాను ప్రభావం ఉంటుందని తెలిపారు. దీనిపై ముందస్తు చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. రోడ్లపై బ్రిడ్జిలు, లోలెవల్ కాజ్‌వేల వద్ద వరద నీరు నిలిచినా, రోడ్లు దెబ్బతిన్నా.. ట్రాఫిక్‌ను డైవర్ట్ చేయాలని అధికారులకు సీఎం రేవంత్ సూచించారు. అవసరమైతే తప్ప ప్రజలు రోడ్లపైకి రాకుండా అవగాహన కల్పించాలని తెలిపారు. అవసరమైనచోట అత్యవసర వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. వరంగల్‌లో తుఫాన్ ప్రభావం ఎక్కువగా ఉన్న నేపథ్యంలో అవసరమైన చోట హైడ్రా సేవలను వినియోగించుకోవాలని చెప్పారు. 24 గంటలు ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షించాలని అధికారులను ఆదేశించారు.
అధికారులతో సమన్వయం చేసుకుని ఉమ్మడి జిల్లాల మంత్రులు, కలెక్టర్లను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. అలాగే.. కలెక్టర్లు ఎప్పటికప్పుడు సమాచారాన్ని సంబంధిత జిల్లా ఇంచార్జ్ మంత్రికి తెలియజేయాలని పేర్కొన్నారు. కాలువలు, వాగులు పొంగిపొర్లుతున్న నేపథ్యంలో స్థానిక ప్రజలను అప్రమత్తం చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలన్నారు. ప్రాజెక్టుల ఇన్ ఎ÷-లో, అవుట్ ఎ÷-లో ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని వివరించారు. ప్రాణనష్టం, పశు నష్టం, పంట నష్టం జరగకుండా అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. ఏ ఒక్కరి ప్రాణాలకు నష్టం జరగడానికి వీల్లేదని తేల్చి చెప్పారు. వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో ఇవాళ్టి వరంగల్ ఆకస్మిక పర్యటన వాయిదా వేసుకున్నట్లు రేవంత్ వెల్లడించారు. శుక్రవారం వరంగల్, హుస్నాబాద్ ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అధికారులు బాధితులను ఆదుకునే ప్రయత్నం చేయాలని పేర్కొన్నారు. ప్రజలను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఇందుకు అవసరమైన అన్ని ప్రణాళికలను సిద్ధం చేసినట్లు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# వరల్డ్ కప్ ఫైనల్లోకి

(మొదటి పేజీ తరువాయి)



జెమీమా రోడ్రిగ్స్ (127 నాటౌట్) అద్భుత సెంచరీతో చెలరేగడంతో, 339 పరుగుల భారీ లక్ష్యాన్ని భారత్ మరో ఓవర్ మిగిలి ఉండగానే 341/5 స్కోరుతో ఛేదించింది.ఈ విజయంతో భారత్ మూడోసారి ప్రపంచకప్ ఫైనల్‌కు చేరగా, ఆస్ట్రేలియా 15 మ్యాచ్‌ల విజయ పరంపరకు తెరపడింది. అంతేకాకుండా, మహిళల, పురుషుల వన్డే ప్రపంచకప్ నాకౌట్ చరిత్రలోనే ఇది అత్యధిక విజయవంతమైన ఛేదనగా రికార్డు సృష్టించింది. 2015 పురుషుల ప్రపంచకప్‌లో దక్షిణాఫ్రికాపై న్యూజిలాండ్ ఛేదించిన 299 పరుగుల రికార్డును భారత్ అధిగమించింది.భారీ లక్ష్య ఛేదనలో భారత్‌కు ఆరంభంలోనే షాక్ తగిలింది. ఓపెనర్లు షఫాలీ వర్మ (10), స్మృతి మంధన (24) త్వరగా ఔటవ్వడంతో 47 పరుగులకే 2 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ దశలో క్రీజులోకి వచ్చిన జెమీమా రోడ్రిగ్స్, కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (89)తో కలిసి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దింది. వీరిద్దరూ ఆసీస్ బౌలర్లను సమర్థంగా ఎదుర్కొంటూ మూడో వికెట్‌కు 167 పరుగుల రికార్డు భాగస్వామ్యం నెలకొల్పారు. మహిళల ప్రపంచకప్‌లో ఆస్ట్రేలియాపై ఇదే అత్యధిక భాగస్వామ్యం కావడం విశేషం.హర్మన్‌ప్రీత్ ఔటైన తర్వాత కూడా జెమీమా ఒత్తిడికి గురికాలేదు. దీప్తి శర్మ (24), రిచా ఘోష్ (26), అమన్‌జోత్ కౌర్ (8 బంతుల్లో 15 నాటౌట్) కీలక సమయాల్లో రాణించి ఆమెకు మద్దతుగా నిలిచారు. అమన్‌జోత్ ఫోర్‌తో విజయ లాంఛనాన్ని పూర్తి చేయగా, జెమీమా ఆనందంతో కన్నీటిపర్యంతమైంది. ఇది ఆమెకు ప్రపంచకప్‌లో తొలి సెంచరీ కావడం గమనార్హం.అంతకుముందు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఆస్ట్రేలియా నిర్ణీత 50 ఓవర్లలో 338 పరుగుల భారీ స్కోరు చేసింది. ఫోబ్ లిచ్‌ఫీల్డ్ (119) సెంచరీతో కదం తొక్కగా, ఎల్లీస్ పెర్రీ (77), ఆష్లే గార్డనర్ (45 బంతుల్లో 63) మెరుపు ఇన్నింగ్స్‌లు ఆడారు. భారత బౌలర్లలో నల్లపురెడ్డి శ్రీ చరణి, దీప్తి శర్మ చెరో రెండు వికెట్లు పడగొట్టారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా, అద్భుతమైన పోరాట పటిమతో విజయం సాధించిన భారత జట్టుపై సర్వత్రా ప్రశంసల వర్షం కురుస్తోంది.

# సూప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్

(మొదటి పేజీ తరువాయి)
ఇప్పటి వరకు ఈ పదవిలో ఉన్న బీఆర్ గవాయ్ నవంబర్ 23వ తేదీన రిటైర్ కానున్నారు. అయితే సుప్రీంకోర్టులో జస్టిస్ సూర్యకాంత్ సీనియర్ న్యాయమూర్తిగా ఉన్నారు. ఈ నేపథ్యంలో తదుపరి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్‌ను నియమించాలంటూ కేంద్ర న్యాయశాఖకు జస్టిస్ బీఆర్ గవాయ్ బుధవారం సిఫార్సు చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ సిఫార్సు చేసిన కొన్ని గంటల్లోనే జస్టిస్ సూర్యకాంత్ నియామకానికి రాష్ట్రపతి ఆమోద ముద్ర వేశారు. ఈ విషయాన్ని కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ తన ఎక్స్ ఖాతా వేదికగా వెల్లడించారు. ఈ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్‌కు కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ శుభాకాంక్షలు తెలియజేశారు. భారత రాజ్యాంగం ప్రసాదించిన అధికారాలను వినియోగించి.. సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్‌ను రాష్ట్రపతి నియమించారని తెలిపారు. 2025, నవంబర్ 24వ తేదీన భారత ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపడతారని పేర్కొన్నారు. చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా బాధ్యతలు చేపట్టనున్న ఆయకు హృదయపూర్వక అభినందలు, శుభాకాంక్షలు తెలిపారు.

# తిరుమల కల్తీ నెయ్యి కేసు

## చిన్న అప్పన్న రిమాండ్ రిపోర్టులో కీలక విషయాలు

(మొదటి పేజీ తరువాయి)
ప్రతి కిలో నెయ్యిపై రూ.25 కమీషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అందుకు భోలేబాబా డెయిరీ యాజమాన్యం నిరాకరించింది. దీంతో ఆ డెయిరీపై అనర్హత వేటు వేసేలా చిన్నఅప్పన్న కుట్రకు తెరలేపారు. డెయిరీని తనిఖీ చేయాలంటూ తితిదే అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చారు. డెయిరీపై అనర్హతవేటు వేసేలా అజ్ఞాతవ్యక్తులతో పిటిషన్లు వేయించారు. చిన్నఅప్పన్న కుట్రతో బోలేబాబా డెయిరీ నుంచి నెయ్యి సేకరణను తితిదే నిలిపివేసింది. ఆ స్థానంలో ప్రీమియర్ అగ్రిఫుడ్స్ సంస్థ ప్రవేశించి.. రూ.138 ఎక్కువ కోట్ చేసింది. పోటీ లేకపోవడంతో కాంట్రాక్టు దక్కించుకుంది. కల్తీ నెయ్యి కేసులో అప్పన్నను 24వ నిందితుడిగా చేర్చింది.

# నేడు తెలంగాణకేబినేట్ విస్తరణ

(మొదటి పేజీ తరువాయి)
22 నెలల క్రితం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు 11 మంది మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. ఆ తరువాత మరో ముగ్గురికి మంత్రులుగా అవకాశం ఇవ్వడంతో కేబినెట్‌లో మంత్రుల సంఖ్య 15కు చేరింది. ఇక మిగిలిన మూడు మంత్రి పదువులపై కాంగ్రెస్ అధిష్టానం కసరత్తు చేసింది. ఈ మూడు మంత్రి పదవుల్లో మైనారిటీ వర్గానికి చెందిన వ్యక్తికి అవకాశం ఇవ్వాలని హైకమాండ్ భావించింది. ఈ క్రమంలో మాజీ క్రికెటర్ అజారుద్దీన్ పేరును అధిష్టానం ఖరారు చేసింది. అజారుద్దీన్‌కు హోం, మైనారిటీ శాఖ ఇచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఇక మంత్రివర్గంలో మరో రెండు ఖాళీలకు అధిష్టానం ఎప్పుడు గ్రీన్ సిగ్నల్ ఇస్తుందో చూడాలి మరి. కాగా.. మైనారిటీని మంత్రివర్గంలోకి తీసుకోవాలని ఎప్పటి నుంచో ఆలోచన ఉందని.. అందులో భాగంగానే అజారుద్దీన్ కేబినెట్‌లోకి తీసుకుంటున్నట్లు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ చెప్పిన విషయం తెలిసిందే. అయితే తనకు హామీ ఇచ్చి పక్కన పెట్టారని రాజగోపాల్ రెడ్డి పదేపదే విమర్శలు చేస్తున్నా ఆయనకు మాత్రం అవకాశం దక్కకపోవడం గమనార్హం.

# పార్థివ దేహాలకు నివాళులు అర్పించి, వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించిన మాజీ సర్పంచ్ టేకూరి.రామసుబ్బమ్మ

**పాములపాడు అక్టోబర్-30 రిపబ్లిక్ న్యూస్:-** పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామంలో తెలుగుదేశం కార్యకర్తలు నులక.సుందరాజు, మరియు కాటేపోగు.జయశేఖర్ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకొని మాజీ సర్పంచ్ టేకూరి.రామసుబ్బమ్మ పూలమాలలు వేసి నివాళులు అర్పించి, అంతర్జాతీయ సమాజ సేవకుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు తరపున ఇరువురి కుటుంబాలకు 5000/-రూపాయల ప్రకారం ఆర్థిక సాయం అందించారు. ఇలాంటి సమయాల్లోనే ధైర్యంగా ఉండాలని, మీకు అన్ని విధాలుగా తోడుగా వుంటామని ఆయన కుటుంబానికి మాజీ సర్పంచ్ టేకూరి.రామసుబ్బమ్మ భరోసా ఇచ్చారు.



ఈ విషయం తెలుసుకొని సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్.టేకూరి.నాగేశ్వరావు ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ బోనపల్లె సత్యరాజు, ఎంపీటీసీ శివకుమార్, యువరాజు, ప్రసాద్, శ్రీధర్, చిన్నస్వామి ఆచారి, కుటుంబ రావు, రత్నాకర్, వార్డు మెంబర్ లక్ష్మన్న, వేమా రెడ్డి, సుబ్బారావు, గాండ్ల ప్రసాద్, బోనపల్లె వినయ్, జీవన్న, డీలర్ మధు, ప్రసన్న, జనసేన శేషు, ఆంథోనీ, విశ్వనాధం, సునీల్ ఎం.నాగరాజు, జనార్ధన్ నాయక్, ఎస్.నాగరాజు, శ్యామరాజు,సుంకన్న, ఎగ్గొని రాముడు, తాటిపాటి నాయుడు, దార కిరణ్,పక్కిరయ్య, శ్రీను, సుందరాజు, యోసేపు, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# న్యూ ఎస్సీ కాలనీలో మరుగుదొడ్ల శుభ్రం

## కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ డైరెక్టర్ కదిరికోట శాలెం

**ఎమ్మిగనూరు, అక్టోబర్, 30,(రిపబ్లిక్ న్యూస్)** ఎమ్మిగనూరు పట్టణంలోని న్యూ ఎస్సీ కాలనీ మహిళల కోరిక మేరకు, ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల ప్రకారం, ఎమ్మిగనూరు కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ డైరెక్టర్ కదిరికోట శాలెం పర్యవేక్షణలో కాలనీ పరిసర ప్రాంతాల్లో ఉన్న మరుగుదొడ్లను శుభ్రం చేయించే కార్యక్రమం చేపట్టబడింది.ఈ సందర్భంగా మున్సిపల్ శానిటరీ సిబ్బంది సహాయంతో మరుగుదొడ్ల చుట్టుపక్కల ఉన్న కలుపు మొక్కలను తొలగించడం, చెత్తను సేకరించి శుభ్రత పనులు నిర్వహించడం జరిగింది.కాలనీ మహిళలు ఈ చర్య పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, తమ అభ్యర్థనకు తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే కి, అలాగే ప్రత్యక్షంగా కార్యక్రమాన్ని పర్యవేక్షించిన కదిరికోట శాలెం కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, స్థానిక నాయకులు, పాల్గొన్నారు



# జయన్న కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**ఎమ్మిగనూరు, అక్టోబర్, 30,(రిపబ్లిక్ న్యూస్):** పట్టణంలోని 17వ వార్డు టీడీపీ మాజీ కౌన్సిలర్ బోయ లక్ష్మీ, కాంట్రాక్టర్ జయన్నల కుమారుడు రామాంజనేయులు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. అలాగే జయన్న అమ్మ కూడా మృతి చెందారు. బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి 17వ వారులోని జయన్న ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుమారుడు మృతి చెందిన విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. రామాంజనేయులు పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నవాడని, చిన్న వయసులోనే మృతి చెందడం బాధాకరమన్నారు. పార్టీ అండగా ఉంటుందని అధైర్య పడాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నగర పౌరుల అరచేతిలో నగరపాలక సేవలు

## ప్రతి ఒక్కరూ 'పురమిత్ర' యాప్ డౌన్లోడ్ చేసుకోవాలి

## నగరపాలక కమిషనర్ -పి. విశ్వనాథ్ పిలుపు

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 30)** నగర పౌరులు ఇకపై నగరపాలక సేవలను తమ మొబైల్ ఫోన్ ద్వారా సులువుగా పొందవచ్చని నగరపాలక కమిషనర్ పి. విశ్వనాథ్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సౌకర్యార్థం రూపొందించిన 'పురమిత్ర' యాప్ ద్వారా నగర సంబంధిత అన్ని సేవలను ఒకే చోట అందుబాటులో ఉంచినట్లు చెప్పారు.



తాగునీరు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, ఇళ్ల చెత్త సేకరణ, ఇంటి పన్ను చెల్లింపు, దోమలు %-% కుక్కల బెడద, రోడ్లపై గుంతలు వంటి 119 రకాల సేవలు ఈ యాప్‌లో లభ్యమవుతాయని వివరించారు. ఇకపై కార్యాలయానికి రావాల్సిన అవసరం లేకుండా, పౌరులు తమ ఫోన్‌లోనే అన్ని సేవలు పొందవచ్చని తెలిపారు. పురమిత్ర అని టైప్ చేస్తే యాప్ ప్లే స్టోర్ లేదా యాప్ స్టోర్లో లభిస్తుందని చెప్పారు. ఫిర్యాదులను టైప్ రూపంలో గానీ, వాయిస్ రూపంలో గానీ పంపవచ్చని, ఫోటో జతచేస్తే అది ఏఐ సాంకేతికత ద్వారా సంబంధిత అధికారికి ఆటోమేటిక్‌గా చేరుతుందని వివరించారు.పౌరులు వెంటనే పురమిత్ర యాప్ డౌన్లోడ్ చేసుకుని నగరపాలక సేవలను సులభంగా వినియోగించుకోవాలని కమిషనర్ పిలుపునిచ్చారు. పరిశుభ్రత, తాగునీరు, లైటింగ్, డ్రైనేజీ, రోడ్లపై గుంతలు వంటి అంశాలను యాప్ ద్వారా తెలియజేస్తే మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి పరిష్కార చర్యలు తీసుకుంటారని ఆయన పేర్కొన్నారు.

# ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేత

## ఆలయ ఈవో ఏ.నాగ ప్రసాద్

**బండి ఆత్మకూరు,అక్టోబర్ 30, (రిపబ్లిక్ న్యూస్): -** నల్లమల అటవీ ప్రాంతంలోనీ అతి పురాతన శైవక్షేత్రం ఓంకారం శ్రీ గంగా ఉమాసమేత ఓంకార సిద్దేశ్వర స్వామి దేవస్థానంలో ఈనెల 22వ తేదీ నుంచి నిర్వహించనున్న కార్తీక మాస మహెూత్సవాలకు హాజరుకావాలని శ్రీశైలం నియోజకవర్గం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డిని ఆహ్వానించారు. గురువారం వేల్పనూరు గ్రామంలోని ఎమ్మెల్యే నివాసంలో దేవస్థానం చైర్మన్ అల్లే చెన్నారెడ్డి, ఈవో ఏ.నాగ ప్రసాద్ ధర్మకర్త ఏ.చంద్రశేఖర్, అర్చకులు మృగపాణి శర్మ, చక్రపాణి శర్మలతో పాటు సింగవరం టిడిపి నాయకులు రామసుబ్బయ్యలు ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈనెల 22వ తేదీ నుంచి నవంబర్ 20వ తేదీ వరకు ఓంకార క్షేత్రంలో కార్తీకమాస మహౌత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నవంబర్ 5వ తేదీన ప్రత్యేకంగా కార్తీక దీపోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించనున్నట్లు వివరించారు. ఉత్సవాల్లో పాల్గొని శ్రీ గంగా ఉమాసమేత ఓంకార సిద్దేశ్వర స్వామివార్లను దర్శించుకోవాలని బుడ్డా రాజశేఖర్ రెడ్డిని ఆలయాధికారులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఓంకార క్షేత్రానికి తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, తమిళనాడు తదితర సుదూర ప్రాంతాల నుంచి శివభక్తులు వేలాదిగా వస్తారని వారు ఇబ్బందులు పడకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. కార్తీక మాస మహౌత్సవాలకు సంబంధించిన ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకున్నారు. వారి వెంట ఆలయ సిబ్బంది ఉన్నారు.



# పేదల ఆపదలో అండగా సీఎం సహాయనిధి

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి టీజీ భరత్

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 30)** ముఖ్యమంత్రి సహాయనిధి సీఎంఆర్ఎఫ్ ద్వారా పేదలకు అండగా నిలుస్తున్నామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ తెలిపారు. కర్నూలు నగరంలోని తన కార్యాలయంలో ఐదుగురికి సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను ఆయన పంపిణీ చేశారు.చెలిమిల అభినయ్ కుమార్‌కి 80,833, రంగమ్మకు 1,20,000, పద్మావతికి 12,300, జె. విలియం కుమార్‌కు 30,541, అల్లూరి సరస్వతికి 1,22,220 విలువైన చెక్కులను మంత్రి అందజేశారు.కష్టకాలంలో కర్నూలు నియోజకవర్గ ప్రజలకు అండగా నిలిచిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఆయన కృతజ్ఞతలు



తెలిపారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు క్లిష్టంగా ఉన్నప్పటికీ, పేద ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సీఎం చూసుకుంటున్నారని అన్నారు.సంక్షేమ పథకాలన్నీ మాటిచ్చినట్లుగా అమలుచేస్తూ, అభివృద్ధి దిశగా



రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని మంత్రి భరత్ పేర్కొన్నారు.చెక్కులు అందుకున్న లబ్ధిదారులు సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి టీజీ భరత్‌ల మేలు మరిచిపోలేమని హర్షం వ్యక్తం చేశారు.

# రెగ్యులర్ కార్మికులకు తక్షణమే యూనిఫామ్ అందించాలని కమిషనర్ కు వినతి

## -ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)



**ఎమ్మిగనూరు, అక్టోబర్, 30,(రిపబ్లిక్ న్యూస్):** మునిసిపల్ పరిధిలో పని చేస్తున్నటువంటి రెగ్యులర్ పారిశుద్ధ్య కార్మికులకు యూనిఫామ్, కొబ్బరినూనె సబ్బులు,చెప్పులు 9 సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్నటువంటి బట్టల కుట్టు కూలీని ఇవ్వాలని కోరుతూ గురువారం రోజున ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్కి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని ఏఐటీయూసీ తాలూకా తాలూకా కార్యదర్శి తిమ్మ గురుడు, మున్సిపల్ కార్మికుల నాయకులు ఎల్లప్ప, శివకృష్ణ తెలిపారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మిగనూరు మున్సిపాలిటీలో పనిచేస్తున్న రెగ్యులర్ కార్మికుల సమస్యలను పరిష్కరించి వారికి రావాల్సిన వంటి వస్తువులను మరియు పనిముట్లను ఇవ్వాలని వారు కోరారు. కార్మికులకు యూనిఫామ్స్ దసరా పండగ ముందు రోజే ఇవ్వడం జరుగుతుందని కానీ ఇప్పటివరకు ఇవ్వకపోవడం చాలా దారుణమని, యూనిఫామ్ కుట్టిన కూలీలు కూడా గత తొమ్మిది సంవత్సరాల నుండి ఇవ్వడంలేదని తక్షణమే కార్మికులకు యూనిఫామ్ తో పాటు సబ్బులు కొబ్బరి నూనె మరియు పనిముట్లు ఇవ్వాలని లేని పక్షంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి విజయేంద్ర,ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్) ఆనంద్, సుందర్ రాజ్, నబి రసూల్, కుమార్, మారెప్ప, భీమన్న గౌడ్, సరస్వతి తదితరులు పాల్గొన్నారు

**మునిసిపల్ కమిషనర్ స్పందన:** రెగ్యులర్, కాంట్రాక్ట్ కార్మికులకు రావలసిన యూనిఫామ్, సబ్బులు నూనె, కుట్టిన కూలి జాతర నాటికి కార్మికులకు అందిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

# ఏప్రిల్ నాటికి మున్సిపల్ భవనం పూర్తి చేయాలి

**-మంత్రి టీజీ భరత్**

**కర్నూలులో అడ్మినిస్ట్రేటివ్ హబ్‌గా అవతరించనున్న నూతన మున్సిపల్ భవనం**

**రూ.28 కోట్ల వ్యయంతో నిర్మాణం, సగం పనులు పూర్తి**

**ప్రజాసౌకర్య దృష్ట్యా వేగవంతంగా పనులు పూర్తి చేయాలని ఆదేశాలు**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 30)** కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ నూతన కార్యాలయ భవనాన్ని వచ్చే ఏడాది ఏప్రిల్ నాటికి పూర్తి చేయాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన కమిషనర్ పి. విశ్వనాథ్తో కలిసి నిర్మాణ పనులను పరిశీలించారు.మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ ప్రస్తుత కార్యాలయం ఇరుకుగా ఉండటంతో ప్రజలకు సౌకర్యంగా సేవలు అందించడం కష్టమవుతోంది. కొత్త భవనం పూర్తయితే పరిపాలనా సామర్థ్యం పెరుగుతుంది. రూ.28 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఈ భవనంలో ఇప్పటికే 50 శాతం పనులు పూర్తయ్యాయి, అని తెలిపారు.భవనం మూడు అంతస్తులుగా, సుమారు 3.12 ఎకరాల విస్తీర్ణంలో నిర్మాణం కొనసాగుతోందని మంత్రి తెలిపారు.మొదటి బిల్లులు ఇప్పటికే మంజూరయ్యాయి. ఇక పనుల్లో ఆలస్యం లేకుండా ఏప్రిల్ నాటికి పూర్తిచేయాలని ఆయన ఆదేశించారు.కమిషనర్ పి. విశ్వనాథ్ మాట్లాడుతూ పాత కార్యాలయం ప్రస్తుత అవసరాలకు సరిపోకపోవడంతో నూతన భవనం నిర్మాణం చేపట్టాం. నాణ్యతా ప్రమాణాలతో పనులు కొనసాగుతున్నాయి. ఏప్రిల్ నాటికి పూర్తి చేయడం లక్ష్యంగా పెట్టుకున్నాం, అని తెలిపారు.అలాగే పాత మున్సిపల్ కార్యాలయాన్ని త్వరలో వెంకటరమణ కాలనీ వద్ద ఫ్రైడ్ ప్లాజాకు తాత్కాలికంగా తరలించి, పాత భవనాన్ని కూల్చనున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో మేనేజర్ ఎన్. చిన్నరాముడు, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, ఎంఈ మనోహర్ రెడ్డి, డిఈఈ గిరిరాజ్, టిపిఈ ఖాసిం వలి, కార్పొరేటర్ కురబ పరమేష్ తదితర అధికారులు పాల్గొన్నారు.



# ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

## : ఎంపీ బస్తిపాటి నాగరాజు

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 30)** ప్రజల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం అంకితభావంతో పని చేస్తోందని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన ఆర్థిక సహాయాన్ని ఆయన తన కార్యాలయంలో లబ్ధిదారుడికి అందజేశారు.ఆస్పరి మండలం జోహారాపురం గ్రామానికి చెందిన తలారి విమల్ నాయుడు, వరలక్ష్మి దంపతులకు ఇటీవల కవల పిల్లలు జన్మించగా, వారు అనారోగ్యానికి గురయ్యారు. ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించేందుకు ఖర్చు ఎక్కువగా రావడంతో ఎంపీ నాగరాజును సంప్రదించగా, ఆయన సిఫారసుతో సీ.ఎం. రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.65,000 మంజూరు అయ్యాయి.తదనంతరం ఎంపీ బస్తిపాటి నాగరాజు, పిల్లల తండ్రి విమల్ నాయుడు పేరిట జారీ చేసిన చెక్కును స్వయంగా లబ్ధిదారుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్ ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.





# డిఈఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక



**ఎమ్మిగనూరు, అక్టోబర్, 30,(రిపబ్లిక్ న్యూస్):** ఎమ్మిగనూరులో దివ్యాంగుల సాధికారత ఫోరం (డిఈఎఫ్) ఆధ్వర్యంలో గురువారం నూతన కార్యవర్గ ఎన్నికలు జరిగాయి. రాష్ట్ర డిఈఎఫ్ అధ్యక్షుడు బి. సి. నాగరాజు, ఉపాధ్యక్షుడు కమతం వెంకటేష్ పాల్గొన్నారు. దివ్యాంగుల హక్కులు, రాయితీలు, రిజర్వేషన్లు సాధన కోసం కృషి చేయాలని నిర్ణయించారు. ఎమ్మిగనూరు తాలుకా అధ్యక్షుడిగా శాకం వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా డి. ఇస్మాయిల్ తదితరులు ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల్లో దివ్యాంగులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# నేటి నుండి విశ్వశాంతి అతిరుద్ర హెూమం

**హెూమాన్ని ప్రజలు జయప్రదం చేయండి - ఎమ్మెల్యే డాక్టర్ బి.వి జయ నాగేశ్వర్రెడ్డి**





**ఎమ్మిగనూరు, అక్టోబర్, 30,(రిపబ్లిక్ న్యూస్):** ప్రజలందరూ విజయవంతం చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి పులుపునిచ్చారు. గురువారం వివర్స్ కాలనీ మైదానంలోని యాగానికి సంబందించిన ఏర్పాట్లను స్వరూపానంద స్వామి తో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు పరిశీలించారు. ఈ యాగానికి తమ వంతు సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు తెలిపారు. ఈ యాగం ని ఎమ్మిగనూరులో చేయాలని నిర్ణయించుకున్న స్వరూపానంద స్వామికి, ఆయన సంకల్పానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఎక్కడైతే హెూమాలు యాగాలు జరుగుతాయో అక్కడ పుణ్యఫలాలు లభిస్తాయని చరిత్ర చెబుతుందని ఆయన అన్నారు. ఈ యాగం ద్వారా ఎమ్మిగనూరు నియోజకవర్గంలో పాటు రాష్ట్రానికి, దేశానికి, ప్రజలందరికీ మంచి జరగాలని కోరుకుంటున్నట్టు తెలిపారు .

# సెక్యూరిటీ గార్డులకు కొత్త వేతనాలు అమలు చేయాలి



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 30)** జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డులకు కొత్త వేతనాలు అమలు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.మునెప్ప, నగర కార్యదర్శి జి.చంద్రశేఖర్, ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు జి.ప్రణీత్, ఎం.రాజు, సురేష్, బాలరాజు తదితరులు ఈగల్ హంటర్ కాంట్రాక్టర్ శంకర్ కి, మేనేజర్ కేజీ.రెడ్డి కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్.మునెప్ప మాట్లాడుతూ కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి, మెడికల్ కాలేజీ, ప్రాంతీయ కంటి వైద్యశాల, అదోని, ఆలూరు, ఎమ్మిగనూరు, పత్తికొండ, కోడుమూరు, వెల్దుర్తి ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న ఒప్పంద సెక్యూరిటీ గార్డులకు జీవో నం.138 ప్రకారం రూ.18,600 వేతనం, 21 సెక్యూరిటీ సూపర్వైజర్లకు కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ, వారాంతపు సెలవులు కల్పించడంతో పాటు రెండు జతల యూనిఫార్ములు, బూట్లు, బెల్టులు ఇవ్వాలని కోరారు. ఈగల్ హంటర్ కాంట్రాక్టర్ శంకర్ మాట్లాడుతూ త్వరలోనే సెక్యూరిటీ గార్డులతో సమావేశం ఏర్పాటు చేసి వేతనాలు, భత్యాల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# పంట నష్ట రైతులను ఆదుకుంటాం

**మత్స్యకారులకు రూ.3500 భృతి**

**ఫజల్ బీమా యోజన అమలుకు చర్యలు**

**రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్**



**అనంతపురం ప్రతినిధి, అక్టోబర్ 30, (రిపబ్లిక్ న్యూస్):** మొంథా తుఫాన్ రాష్ట్రాన్ని అతలాకుతలం చేసింది. దీని ప్రభావంతో రాష్ట్రంలో అనేక ప్రాంతాలలో పంట నష్టం పెద్ద ఎత్తున జరిగింది. ప్రాణ నష్టం తగ్గింది. అందులో భాగంగా అనంతపురం నగరంలో గురువారం బిజెపి ప్రధాన కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మొంథా తుఫాన్ వల్ల అనకాపల్లి, కాకినాడ, రాజమండ్రి, నరసాపురం, మచిలీపట్నం తదితర ప్రాంతాలలో భారీ వర్షాలు కారణంగా పెద్ద ఎత్తున పంట నష్టం జరిగిందన్నారు. పంట నష్ట బాధితులను ఆదుకోనున్నామని, పంట నష్ట బృందాలు అంచనాలు వేయనున్నాయని అందుకోసం సమీక్ష సమావేశం నిర్వహించమన్నారు. బుధవారం జీవోఎం సమావేశాన్ని నిర్వహించి వైద్యశాఖ మంత్రి ఆధ్వర్యంలో అనేక విష జ్వరాల వాటిపై వైద్య బృందాలను ఏర్పాటు చేసి వైద్య సేవలను అందజేస్తున్నామన్నారు. ఏ ఒక్క రైతు నష్టపోకుండా పంట నష్టాన్ని అంచనా వేయనున్నామని పంట నష్ట బాధితుల్ని ఆదుకోనున్నామన్నారు. తుఫాన్ కారణంగా వేటకెళ్ళని పరిస్థితి ఏర్పడి, ఆంధ్ర ప్రాంతంలో 1000 కిలోమీటర్ల మత్స్యకారులు తీవ్రంగా నష్టపోయారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మొంథా తుఫాన్ కారణంగా మత్స్యకారులకు రూ.3500 భృతి ఇవ్వనున్నామన్నారు. మత్స్యకారులకు కొంత వెసులుబాటు కల్పించినందుకు ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని ఆయన తెలియజేశారు.

### ఇన్సూరెన్స్ అమలుకు చర్యలు

ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన కార్యక్రమాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. తుఫాన్ కారణంగా వారు వేటకు వెళ్ళని కారణంగా నష్ట నివారణలో భాగంగా వారి యొక్క బోట్లు, నెట్లు ఎక్కడైనా నష్టపోతే వాటికి పూర్తిస్థాయి ఇన్సూరెన్స్ కల్పించనున్నామన్నారు. రాష్ట్రస్థాయిలో పూర్తిగా ఇన్సూరెన్స్ అమలు చేసే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన చాలా ప్రత్యేకమైనదన్నారు. ఫిష్ ల్యాండ్ కు భరోసా కల్పిస్తున్నామని వారికి మత్స్య సంపద యోజన ద్వారా లోన్లు పొందే అవకాశం కల్పించనున్నామన్నారు. విపత్తుల సందర్భంలో ఎవరూ నష్టపోకుండా అవగాహన కార్యక్రమాలను చేపడతామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయంతో ఫిషర్మెన్ కార్డులను ఇవ్వనున్నామని. ఏపీ ఫిషరీస్ డిపార్ట్మెంట్ అన్నిటికీ ఉపశమనం కల్పిస్తుందన్నారు.

### ప్రతి రైతుకు నష్టపరిహారం ఇచ్చి ఆదుకుంటాం

ఫజల్ బీమా యోజనను పూర్తిస్థాయిలో అమలు చేయనున్నామని, గత ప్రభుత్వం ప్రీమియం మేమే కడతామని చెప్పి, కట్టకపోవడం కారణంగా అనేక మంది రైతాంగం నష్టపోయారన్నారు. రైతు భరోసా కేంద్రంగా ప్రతి రైతుకు పాడిపంటలను పరిశీలించి మ్యాపింగ్ చేశారు. సక్రమంగా ముందుకు పోని కారణంగా ప్రతి రైతుకు ఐడెంటి కార్డులను ఇచ్చి పంట పొలాలను దిగుబడి తదితర వాటిపై నష్టపరిహారం ఇచ్చి ఆదుకోనున్నామని హామీ ఇచ్చారు.

అందులో భాగంగా కూటమి నాయకులు, అధికారులు నిరంతరంగా ప్రజలకు అందుబాటులో ఉండి కష్టపడుతూ ఉంటే ప్రజలు కష్ట సమయంలో ఉన్నప్పుడు ప్రభుత్వంతో కలిసి పని చేయాలి కానీ రాష్ట్రంలో వైసీపీ నాయకులు తుఫాను కారణంగా సహాయక చర్యలను విమర్శిస్తూ ఉండడం సిగ్గుచేటని చేతనైతే వైయస్సార్ నాయకులు తుఫాను ద్వారా నష్టపోయినటువంటి ప్రజలకు సహాయం చేయాలని ఆయన కోరారు. అంతేకాక తిరుమల పరకామణిలో అక్రమాలకు పాల్పడిన వారిపై తగిన చర్యలు తీసుకునే విధంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి సందిరెడ్డి శ్రీనివాసులు, రాష్ట్ర భాజపా అనుబంధ విభాగాల కన్వీనర్ కణంపల్లి చిరంజీవి రెడ్డి, అంకాల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు అశోక రెడ్డి, శ్రీదేవి, ఆంజనేయులు, రత్నమయ్య, లలిత్ కుమార్, కొలిమి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# బస్సు ప్రమాద బాధితులకు రూ.40 లక్షల ఆర్థిక సాయం

**- వేమూరి కావేరీ ట్రావెల్స్ యాజమాన్యం**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 30)**
చిన్నటేకూరు సమీపంలో ఈ నెల 24వ తేదీన జరిగిన బస్సు ప్రమాద దుర్ఘటనలో మరణించిన మరియు గాయపడిన బాధిత కుటుంబాలకు వేమూరి కావేరీ ట్రావెల్స్ యాజమాన్యం రూ.40 లక్షల ఆర్థిక సాయం అందజేసింది. గురువారం ఉదయం కలెక్టర్ ఛాంబర్లో జరిగిన కార్యక్రమంలో, కావేరీ ట్రావెల్స్ ప్రతినిధులు ఆర్థిక సాయం చెక్కును రాష్ట్ర మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి టి.జి. భరత్, జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి, ఎస్పీ విక్రాంత్ పాటిల్, జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి సమక్షంలో అందజేశారు. ఈ ఘటనలో మరణించిన 19 మంది (17 మంది పెద్దలు, 2 మంది చిన్నపిల్లలు) కుటుంబాలకు ఇద్దరికీ రూ.2 లక్షల చొప్పున మొత్తం రూ.38 లక్షలు, అలాగే తీవ్రంగా గాయపడిన నలుగురికి రూ.50 వేల చొప్పున రూ.2 లక్షలు ం మొత్తం రూ.40 లక్షల సాయాన్ని యాజమాన్యం అందించింది.

# ప్రజల భద్రతే ధ్యేయంగా విజిబుల్ పోలీసింగ్ ముమ్మరం

**జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఐపీఎస్ ఆదేశాల మేరకు వాహనాల తనిఖీలు**





**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 30)** ప్రజల భద్రత, రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ లక్ష్యంగా కర్నూలు పోలీసులు విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమాన్ని ముమ్మరం చేశారు. గురువారం సాయంత్రం నగరంలోని ప్రధాన చౌరస్తాలు, రహదారులపై విస్తృతంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా పోలీసులు రోడ్డు భద్రతా నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, మద్యం సేవించి వాహనం నడపరాదని సూచించారు. తనిఖీల్లో ట్రిపుల్ రైడింగ్, నెంబర్‌ప్లేట్లు లేకుండా వాహనం నడపడం, రికార్డులు లేని వాహనాలు, సెల్‌ఫోన్ వాడుతూ డ్రైవింగ్, ర్యాష్ డ్రైవింగ్ వంటి ఉల్లంఘనలపై చర్యలు తీసుకున్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని, ప్రతి డ్రైవర్ రోడ్డు భద్రతకు భాగస్వామి కావాలని పోలీసులు సూచించారు.

# భూ వివాదానికి శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేద్దాం

**బాధితులు, పెద్దలతో పరిటాల శ్రీరామ్ సమావేశం**

**ఎవరూ ఆందోళన చెందవద్దు.. మీ ఇంటికి, మీ స్థలానికి మాది బాధ్యత...**

**పరిటాల శ్రీరామ్, పరిటాల సునీత**



**అనంతపురం రూరల్, అక్టోబర్ 30,(రిపబ్లిక్ న్యూస్):**
రూరల్ మండల పరిధిలోని పాపంపేట భూ వివాదానికి శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేద్దామని పరిటాల శ్రీరామ్, సునీత పేర్కొన్నారు. గత కొన్ని రోజులుగా ఇక్కడ సామాన్య ప్రజల భూములను, ఇళ్లను మరొకరు కాజేస్తున్నారంటూ వస్తున్న అంశం మీద ఇటీవల పరిటాల శ్రీరామ్ స్పందించారు. మూడు రోజుల క్రితం ఈ అంశంపై మాట్లాడిన శ్రీరామ్.. బాధితులు, పాపంపేట పెద్దలతో సమావేశమవుతామని చెప్పారు. చెప్పిన ప్రకారం బుధవారం అనంతపురం నగరంలో తన క్యాంప్ కార్యాలయంలో బాధితులు, పాపంపేట పెద్దలతో పరిటాల సునీతతో కలసి సమావేశమయ్యారు. సమస్య పరిష్కారానికి ఏం చేయాలన్న దానిపై సుదీర్ఘంగా చర్చించారు. తాత్కాలికంగా ఈ సమస్యకు పరిష్కారం చూపడం కాదని.. మొత్తం ఇక్కడ నివాసముంటున్న వారందరికీ శాశ్వత పరిష్కారం చూపే ప్రయత్నం చేద్దామని శ్రీరామ్ అన్నారు. భవిష్యత్ లో మరెవరూ ఇది మాది అని వచ్చేందుకు వీలు లేకుండా చేసేలా ముందుకెళ్దామన్నారు. సమావేశం అనంతరం బాధితులకు శ్రీరామ్ ఒక స్పష్టమైన భరోసా ఇచ్చారు. మీరు ఉంటున్న నివాస గృహాలతో పాటు మీరు కొన్న ఖాళీ స్థలాలు మీకే చెందేలా శాశ్వత పరిష్కారాన్ని చూపేలా ముందుకు వెళ్దామన్నారు. ఇది పాపంపేట వాసులకు ఇస్తున్న భరోసా అని శ్రీరామ్ తో పాటు ఎమ్మెల్యే పరిటాల సునీత స్పష్టమైన హామీ ఇచ్చారు. దీనిపై పాపంపేట వాసులు హర్షం వ్యక్తం చేశారు.

# రహదారి విస్తరణకు అందరూ సహకరించాలి

**- మంత్రి టీజీ భరత్**

**కిడ్స్ వరల్డ్ నుంచి బుధవారపేట బ్రిడ్జి వరకు రహదారి విస్తరణ పనులు త్వరలో**

**ఆస్తి కోల్పోయే వారికి నాలుగు రెట్లు టిడిఆర్ బాండ్లు**

**ప్రత్యామ్నాయ స్థల కేటాయింపుకు చర్యలు ప్రారంభం**







**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 30)**
కిడ్స్ వరల్డ్ నుండి బుధవారపేట బ్రిడ్జి వరకు రహదారి విస్తరణకు భూమి, భవన యజమానులు సహకరించాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ విజ్ఞప్తి చేశారు. గురువారం నగరంలోని ఎస్బీఐ ఎంప్లాయీస్ కాలనీలో కమిషనర్ పి. విశ్వనాథ్ ఆధ్వర్యంలో రహదారి విస్తరణ బాధితులతో సమావేశం నిర్వహించారు.
మంత్రి మాట్లాడుతూ, నగరంలో ట్రాఫిక్ రద్దీ పెరుగుతోందని, దాన్ని తగ్గించేందుకు రహదారి విస్తరణ తప్పనిసరి అన్నారు. ఈ విస్తరణ ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉందని, ఇప్పుడు ప్రజల సహకారంతో వేగంగా పూర్తి చేయగలమని పేర్కొన్నారు. మొత్తం 180 పైగా ఆస్తులు విస్తరణలో ప్రభావితమవుతున్నాయని, ప్రస్తుతం ఉన్న రహదారిని 50 అడుగుల వరకు విస్తరించనున్నట్లు తెలిపారు. మొదటి దశలో 175 మీటర్ల వరకు పనులు ప్రారంభమవుతున్నాయని వివరించారు. భూమి, భవన నష్టానికి సంబంధించి ఆస్తి విలువకు నాలుగు రెట్లు టిడిఆర్ బాండ్లు ఇవ్వనున్నామని, భవన నష్టం విషయంలో ఆర్‌అండ్‌బి శాఖ ద్వారా నష్టపరిహారం అందిస్తామని చెప్పారు. పూర్తిగా ఆస్తి కోల్పోయే వారికి ప్రత్యామ్నాయ స్థలాలు నగర పరిధిలోనే కేటాయిస్తామని హామీ ఇచ్చారు. మంత్రి ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, అభ్యంతరాలు, సందేహాలు ఉంటే అధికారులు పరిష్కరిస్తారు. త్వరితగతిన ముందుకు వస్తే అందరికీ ఒకేసారి న్యాయం చేస్తాం అన్నారు. కార్యక్రమంలో సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, ఎంఈ మనోహర్ రెడ్డి, డిసిపి వెంకటరమణ, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, సూపరింటెండెంట్ సుబ్బన్న, కార్పొరేటర్లు పరమేష్, క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కీసర బ్రిడ్జి వద్ద మున్నేరు వరద ఉధృతి పెరుగుదల

## -ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పిలుపు

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ అక్టోబర్30 (రిపబ్లిక్ న్యూస్)**
గురువారం నాడు ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాల ప్రభావంతో మున్నేరు నది వరద ఉధృతి గణనీయంగా పెరిగింది. కీసర బ్రిడ్జి వద్ద నది ప్రవాహం 1,17,399 క్యూసెక్కులకు చేరింది. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు, కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురాం తదితరులతో కలిసి వరద పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సౌమ్య మాట్లాడుతూ, "మున్నేరు నది పరివాహక ప్రాంత ప్రజలు వచ్చే రెండు రోజులు అప్రమత్తంగా ఉండాలి. ఎగువ



ప్రాంతాల నుంచి మరిన్ని నీటివిడుదలలు వచ్చే అవకాశం ఉన్నందున వరద ఉధృతి మరింత పెరగవచ్చు. ప్రజలు తమ ప్రాణభద్రత కోసం పునరావాస కేంద్రాలకు తరలివెళ్లాలి," అని సూచించారు. బుధవారం రాత్రి నుంచే అధికారులు ప్రజలను అప్రమత్తం చేస్తూ, సురక్షిత ప్రదేశాలకు తరలిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. పునరావాస కేంద్రాల్లో బాధితులకు ఆహారం, తాగునీరు, వైద్య సేవలు, విద్యుత్, పరిశుభ్రత వంటి అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా అధికారులను ఆదేశించారు. మున్నేరు నది పరివాహక ప్రాంతమంతా అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతి నిధులు సమన్వయంతో పనిచేస్తూ పరిస్థితిని నియంత్రణ లో ఉంచేందుకు చర్యలు కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్ర మంలో కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి వెంకట సత్యనారాయణ బాబు, కూటమి నేతలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడలో భవానిఘాట్‌లో ఘనంగా ఛఠ్ పూజా కార్యక్రమాలు

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ అక్టోబర్30 (రిపబ్లిక్ న్యూస్)**
విజయవాడలో భవానిఘాట్‌లో ఉత్తరభారతీయుల ప్రత్యేక ఛఠ్ పూజా కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమం ప్రకృతి పరిరక్షణ, సర్వమానవాళి శ్రేయస్సు కోసం ఆరాధ్య సూర్యభగవానికి అంకితం చేయబడింది. ఉత్తరభారతీయ సేవా సమితి అధ్యక్షులు భావేష్ పాఠక్ మరియు ఉపాధ్యక్షుడు పంచానంద్ సా మాట్లాడుతూ, "సర్వమానవాళి సుభిక్షం, సుఖసంతోషాలతో ఉండాలన్న ఆకాంక్షతో, సూర్యభగవానుడికి ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనందంగా ఉంది. ప్రకృతి, పర్యావరణ పరిరక్షణ కోసం ఛఠ్ పూజలు నిర్వహించడం ఒక సాంప్రదాయ ధర్మకార్యం" అన్నారు. భవాని ఘాట్‌లో ఉత్తరభారతీయ



సేవా సమితి ఆధ్వర్యంలో భక్తులుబీహార్, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్ మొదలైన ప్రాంతాల నుంచి సుమారు 500 మంది పాల్గొని, భక్తి శ్రద్ధలతో ప్రత్యేక స్నానాలు చేసి, కృష్ణమ్మ వడిలో ఛఠ్ పూజా కార్యక్రమా లను ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో మొదటి రోజు సూర్యాస్తమయ సమయంలో, రెండవ రోజు ఉదయాన్నే సూర్యోదయ సమయంలో భక్తులు విభిన్న రకాల పండ్లు, సుగంధద్రవ్యాలు సమర్పించి, నీటిలో మునిగి తమ కోరికలను కొరుకున్నారు. ముఖ్యంగా, ఈ పూజలో సూర్యుని సోదరి అయిన ఛఠీ మైయా కు సకల నియమాలు, నిష్ఠలతో జపించి పూజలు నిర్వహిస్తారు. కార్యక్రమంలో సెక్రటరీ ఉదయ్ సాయి సచ్చివ్ నివేష్ కుమార్, రాంబందన్ నిషాద్, రవిశంకర్ పండిట్, మనిష్ కుమార్, రాహుల్ కుమార్, పియాన్సు రాజ్, కన్నయ్యకుమార్, గిరిజేష్ కుమార్, రేఖదేవి, మున్నిదేవి తదితరులు పాల్గొన్నారు.

# "మొంథా తుఫాను ప్రభావితులకు ఆర్యవైశ్య సంఘం బియ్యం సహాయం"

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ అక్టోబర్30 (రిపబ్లిక్ న్యూస్)**
మొంథా తుఫాను కారణంగా నందిగామ గ్రామ పరిసరాలు వరద నీటితో నిండిపోయి, వృద్ధులు, చంటి పిల్లలు, ఒంటరి మహిళలు మరియు నిరుపేద కుటుంబాలు దారుణ పరిస్థితుల్లో ఉండిపోయాయి. ఆర్యవైశ్య సంఘం %-% నందిగామ ప్రాతినిధ్యంలోని పారేపల్లి సాయిబాబు ఆధ్వర్యంలో, ఉమా కాలనీ పక్కన గుంట క్వారీ రోడ్డు ప్రాంతంలో 21 నిరుపేద కుటుంబాలకు ఒక్కొక్కరికి 10 కేజీలు సాంబా మసూరి బియ్యం పంపిణీ చేయబడింది.



**సహకారం అందించిన వారు :**
పోలిశెట్టి కుటుంబ సభ్యులు: స్వర్గీయ పోలిశెట్టి సుధాకర్ భార్య పద్మావతి, కుమారులు పోలిశెట్టి వెంకటరావు, ఉపేంద్ర, సురేష్

**ఇతర ప్రముఖులు :** పబ్బతి జనార్ధనరావు, ఈదావెంకటరెడ్డి, ఏడకొండలు, బలుసుపాటి నాగరాజు, మనోజ్ భోజనం, బండి డ్రైవర్ శివాజీ

ప్రజలకు సాయం అందిస్తూ, సంఘం నిరుపేదలకు తక్షణ సహాయం అందించడం ద్వారా ఒక మంచి సామాజిక దృష్టాంతం నెలకొల్పింది.

# చందర్లపాడు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమావేశం





**ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు అక్టోబర్30 (రిపబ్లిక్ న్యూస్)** చందర్లపాడు మండల వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల విస్తృత స్థాయి సమావేశం చందర్లపాడు పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో మాజీ శాసన సభ్యులు, నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ మొండితోక జగన్మోహనరావు పార్టీ నాయకులు, కార్యకర్తలకు పలు సూచనలు అందించారు. ప్రధానంగా :పార్టీ కమిటీల నిర్మాణం, గ్రామ స్థాయి నుండి అనుబంధ విభాగాల ఏర్పాట్లను చేయాలని సూచించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, కూటమి ప్రభుత్వం చేస్తున్న మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటీ సంతకాల సేకరణ ఉద్యమంని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చందర్లపాడు మండల ముఖ్య నాయకులు, వివిధ హోదాల పార్టీ ప్రముఖులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.ద

# విధి నిర్వహణలో మహిళా ఉద్యోగుల పాత్ర కీలకం



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ అక్టోబర్30 (రిపబ్లిక్ న్యూస్)**
సమాచార శాఖ అదనపు డైరెక్టర్ ఎల్.స్వర్ణలత తెలిపారు, ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే మహిళా ఉద్యోగులు వారి విధుల నిర్వహణలో కీలక సేవలను అందిస్తున్నారని. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా వ్యవహరిస్తూ, సమాచార, పౌర సంబంధాల శాఖలో అత్యంత సమర్ధవంతంగా సేవలందిస్తు న్నందుకు సూపరింటెండెంట్ ఎం. రూపవాణి (విజయవాడ రాష్ట్ర సమాచార కేంద్రం) మరియు లైబ్రేరియన్ జాస్తి వెంకటలక్ష్మి అభినందనీయులని పేర్కొన్నారు. ఈ నెల 31న పదవి విరమణ చేయనున్న రూపవాణి, వెంకటలక్ష్మిలకు రాష్ట్ర సమచార మరియు పౌర సంబంధాల కమిషనర్ కార్యాలయంలో గురువారం సన్మాన కార్యక్రమం నిర్వహిం చారు. కార్యక్రమంలో అడిషనల్ డైరెక్టర్ స్వర్ణలత మాట్లాడుతూ, ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే మహిళా ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకమని, ఒకవైపు గృహిణిగా, మరోవైపు ఉద్యోగిగా భాధ్యతలను అలసకమేకుండా నిర్వహిస్తున్నారని గుర్తుచేశారు. వెంకటలక్ష్మి 40 సంవత్సరాలు, రూపవాణి 33 సంవత్సరాల పాటు తమ విధులను నిర్వర్తిస్తూ సేవలు అందించార న్నారు. వారి సేవలు నేటి తరం ఉద్యోగులకు స్ఫూర్తిగా నిలుస్తా యని, ప్రభుత్వానికి, ప్రజలకు సమాచార శాఖలలో పని చేసే అవకాశం అందడం అదృష్ట మని, ఉద్యోగులు సమర్ధవంతం గా పనిచేసి మంచి పేరు సంపాదించాలని తెలిపారు. కార్యక్రమంలో వెంకటలక్ష్మి ప్రసాద్ దంపతులు, రూపవాణి లను సన్మానించారు. అలాగే రాష్ట్ర సమాచార శాఖ జాయింట్ డైరెక్టర్ ఐ. సూర్యచంద్ర రావు, డిప్యూటీ డైరెక్టర్లు బి. పూర్ణచంద్ర రావు, వెంకట్రాజు గౌడ్, డి.రమేష్ భాస్కరనారాయణ, ఎడిలు ఎస్.వి.మోహన్ రావు, పి. రాజశేఖర్, ఎ.ఎస్.వీరభద్రరావు, ఎ.నారాయణరెడ్డి, డిఐపిఆర్ఓ కె.వి.రమణ రావు, డిఎల్‌పిఆర్ ఓ కె.రవి, విశ్రాంత అధికారి ఎస్. శ్రీనివాస్ జీవన్ తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ జిల్లాలో వరద ముప్పు: లంక గ్రామ, లోతట్టు ప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి - దేవినేని ఉమా



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ అక్టోబర్30 (రిపబ్లిక్ న్యూస్)**
రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పులిచింతల ప్రాజెక్ట్‌లో లక్షల క్యూసెక్కుల వరద నీరు చేరుతోంది.
ప్రభుత్వం ముందస్తు చర్యలతో ప్రాణ నష్టం రాకుండా చూసింది, అధికారులు క్షణక్షణం పరిస్థితిని పరిశీలిస్తున్నారు. మున్నేరు, కీసర, వైర, కట్టలేరు వాగుల నుంచి ప్రకాశం బ్యారేజ్‌కి వరద నీరు చేరుతోంది. లంక గ్రామాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలు పునరావాస కేంద్రాలకు తరలించబడేలా సూచనలు ఇవ్వబడ్డాయి. మంత్రి లోకేష్ ఆర్టీజీ కార్యాలయంలో మానిట రింగ్, ఉప సీఎం పవన్ కళ్యాణ్ తుపాను ప్రభావిత ప్రాంతాల్లో రైతులను పర్యటించి భరోసా ఇచ్చారు. దేవినేని ఉమా: "ప్రకృతి విపత్తులు ఎప్పుడైనా రావచ్చు, కానీ ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుంటే ప్రాణ, ఆస్తి నష్టం తప్పించుకోవచ్చు."

# మొంథా తుఫాను ప్రభావం లింగాల -మునేరు బ్రిడ్జిపై వరద ఉధృతి -రాకపోకలు నిలిపివేత



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట అక్టోబర్30 (రిపబ్లిక్ న్యూస్)**
మొంథా తుఫాను ప్రభావంతో తెలంగాణా రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాల కారణంగా నదులు, వాగులు ఉప్పొంగి వరద పరిస్థితులు ఏర్పడ్డాయి. వత్సవాయి మండలం పరిధిలోని లింగాల మునేరు బ్రిడ్జి వద్ద వరద ప్రవాహం ప్రమాద స్థాయికి చేరుకోవడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ఈ పరిస్థితిని పరిశీలించేందుకు పార్లమెంట్ సభ్యుడు కేశినేని శివనాద్ చిన్ని, ఇన్‌చార్జి మంత్రి సత్యకుమారి యాదవ్, కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురామ్, శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య సందర్శించారు. వారి సమక్షంలో అధికారులు బ్రిడ్జిపై రాకపోకల ను తాత్కాలికంగానిలిపివేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే సమీపంలోని సురక్షిత ప్రదేశాలకు వెళ్లాలని సూచించారు. అధికారులు వరద పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.

# పునరావాస కేంద్రాన్ని సందర్శిం చిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

## - బాధితుల సమస్యలు తెలుసుకుని అధికారులకు సూచనలు





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ అక్టోబర్30 (రిపబ్లిక్ న్యూస్)** ఎగువ ప్రాంతాల నుంచి మున్నేరు వరద కొనసాగుతున్న నేపథ్యంలో, కీసర గ్రామంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఉమ్మడి కృష్ణాజిల్లా కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురాం కూడా ఆమెతో పాటు ఉన్నారు. గత మూడు రోజులు గా ఈ కేంద్రంలో 87 మందివరద బాధితులు తలదాచుకుంటు న్నారని అధికారులు ఎమ్మెల్యేకు వివరించారు. బాధితులతో ప్రత్యక్షంగా మాట్లాడిన తంగిరాల సౌమ్య, అందుతున్న వసతి, ఆహారం, వైద్య సదుపాయాలపై సమాచారం తెలుసుకుని, అవసరమైన చోట తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.
వరద ప్రవాహం మరింత పెరిగే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని బాధితుల సంఖ్య పెరగవచ్చని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అందు వల్ల ప్రజల భద్రత, ఆరోగ్యం, ఆహార అవసరాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి వెంకట సత్యనారాయణ బాబు, కూటమి నేతలు, అధికారులు, పునరావాస కేంద్ర బాధితులు తదితరులు పాల్గొన్నారు.

# తుఫాను ప్రభావిత పంట పొలా లను పరిశీలించిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల అక్టోబర్30 (రిపబ్లిక్ న్యూస్)**
ఇటీవల తుఫాను ప్రభావంతో తీవ్ర నష్టం జరిగిన పంట పొలాలను పరిశీ లించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గురువారం కంచికచర్ల మండలం కీసర గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమెతో పాటు వ్యవసాయ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. కీసర పరిసర ప్రాంతాల్లో ప్రత్తి, మొక్కజొన్న పంటలు తీవ్రంగా



దెబ్బతిన్నా యని రైతులు ఎమ్మెల్యేకు వివరించారు. పంట పొలాల్లో ప్రత్యక్షంగా నష్టాన్ని పరిశీలించిన తంగిరాల సౌమ్య రైతులతో మాట్లాడుతూ, వారి సమస్య లను శ్రద్ధగా విన్నారు. నష్టపరిహార అంచనాలను త్వరితగతిన సిద్ధం చేయాలని ఆమె అధికారులు ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ %-% "కూటమి ప్రభుత్వం రైతన్నకు అండగా నిలుస్తుంది. ప్రకృతి విపత్తుల వల్ల నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటాం. రైతుల నష్టాన్ని తగ్గించేందుకు అవసరమైన సహాయం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది," అని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి వెంకట సత్యనారాయణ బాబు, రైతులు, రైతు నాయకులు, కూటమి నేతలు, స్థానిక ప్రజా నీకం తదితరులు పాల్గొన్నారు.

# తుఫాను ప్రభావిత వరి పొలాల ను పరిశీలించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య





**ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల అక్టోబర్ 30 (రిపబ్లిక్ న్యూస్)** తుఫానుతో నష్టపోయిన వరి పంట పొలాలను గురువారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె పరిటాల గ్రామాన్ని సందర్శించి, స్థానిక రైతులతో మాట్లాడారు. వ్యవసాయ శాఖ అధికారులు, స్థానిక రైతులు,ప్రజాప్రతినిధులు ఈ పర్యటనలో పాల్గొన్నారు. తుఫాను కారణంగా నేలమట్ట మైన పంటలను ప్రత్యక్షంగా పరిశీలించిన సౌమ్య, రైతుల ఆవేదనను విన్నారు. పంట నష్టాల తీవ్రతను బట్టి అంచనా వేసి, నష్టపరిహారాన్ని త్వరిత గతిన అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యమాట్లాడుతూ, "ప్రకృతి విపత్తుల వల్ల ఇబ్బందు లు ఎదుర్కొంటున్న రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తుంది. న్యాయమైన పరిహారం అందిం చేందుకు తగిన చర్యలు తీసుకుంటాం,"అని పేర్కొన్నారు. రైతుల సంక్షేమం పట్ల ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి వెంకట సత్యనారాయణ బాబు, రైతు నాయకులు, కూటమి నేతలు, వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ప్రాణ రక్షణే ప్రాధాన్యం

## నందిగామ వరద ప్రభావిత ప్రాంతాల పర్యటనలో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ అక్టోబర్30 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ పట్టణం మొంథా తుపాన్ ప్రభావంతో మున్నేరు నది ఉధృతంగా ప్రవహించడం తో పలు ప్రాంతాలు వరద ముప్పును ఎదుర్కొంటున్నాయి. ఈ పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గురువారం నాడు పట్టణంలోని 2వ వార్డు పరిధిలోని వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించారు. ఈ పర్యటనలో మున్సిపల్ చైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి, అధికారులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు పాల్గొన్నారు. వారు కలిసి స్థానిక ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.
ఎమ్మెల్యే సౌమ్య బాధితులతో మాట్లాడి, వారికి ధైర్యం చెప్పి, అవసరమైన అన్ని సదుపాయాలు %-% ఆహారం, తాగునీరు, వైద్య సహాయం %-% అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులకు సూచించారు. "ప్రజల ప్రాణ రక్షణే మా ప్రాధాన్యం. ఎవరూ ఇళ్లలో ఉండకూడదు. అధికారులు ప్రతి ఒక్కరిని పునరావాస కేంద్రాలకు తరలించి, వారికి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలి," అని ఆమె అన్నారు. అంతేకాక, పునరావాస కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశామని, ప్రభుత్వం ప్రజలతో ఉందని ఎమ్మెల్యే తెలిపారు.

# ఘనంగా ‘ రాయలసీమ రాజకీయ ఋషి’ పుస్తకావిష్కరణ

**అనంతపురం సాహిత్యం, అక్టోబర్ 30,(రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్, గోపాల్ రావు ఠాకూర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో తెలుగు ప్రాంతాలలో ఆర్ఎస్ఎస్, రాయలసీమ రాజకీయ ఋషి, మాజీ ఎమ్మెల్సీ డి.సూర్యప్రకాశ రెడ్డి పుస్తకాలను ఆవిష్కరించారు. గురువారం నగరంలో ఉదయం జి ఆర్ ఫంక్షన్ హాల్ లోఘనంగా పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.అందులో భాగంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, ఆర్ ఎస్ ఎస్ ప్రాంత కార్యకారిణి సభ్యులు యుగంధర్ జి, డాక్టర్ వడ్డి విజయ సారధి, గోపాల్ రావు ఠాకూర్ మెమోరియల్ ట్రస్ట్ సభ్యులు సత్యమూర్తి, లక్ష్మీదేవి, అనంతపురం విభాగ్ సంఘచాలక్ హిమకర్ పుస్తకావిష్కరణ చేశారు.






### 100 వసంతాల ప్రవాహం సంఘ గంగ

**భాజపా రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్**

100 వసంతాల ప్రవాహం సంఘ గంగ అని ఎందరో ఋషులు మునులు తపస్సులు ఈ కార్యాన్ని ముందుకు నడిపిస్తున్నారని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ పేర్కొన్నారు. ఆర్ ఎస్ ఎస్ అనంతపురం,గోపాలరావు ఠాకూర్ మెమోరియల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో సంయుక్తంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈశ్వరార్చన భావనతో ఆదర్శవంతమైన జీవితం అందుకు దేవి రెడ్డి సూర్య ప్రకాష్ రెడ్డి ఒక నిదర్శనం అన్నారు. రాయలసీమ గాంధీగా సూర్య ప్రకాశ్ రెడ్డిని పిలుచుకుంటారన్నారు. తన తండ్రి పీవీ చలపతిరావుతో డీఎస్పీ రెడ్డికి ప్రత్యేక అనుబంధం ఉండేదన్నారు. మా తండ్రి రెండుసార్లు రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు స్వీకరించడానికి డీఎస్పీ రెడ్డి సహకారం ఉందన్నారు. ఎన్టీఆర్ శాసనమండలి రద్దు చేశారని, శ్రీశైలంలో శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని దర్శించకపోవడాన్ని ఎన్టీఆర్ ను నిలదీశారని పేర్కొన్నారు. ఎన్టీఆర్ రెండో మారు ముఖ్యమంత్రి అయ్యాక డీఎస్పీ రెడ్డి సూచనను పరిగణలోకి తీసుకొని శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శించారన్నారు. డీఎస్పీ రెడ్డి మొత్తం మూడు మార్లు ఎమ్మెల్సీగా గెలిచారని అందులో ఎమర్జెన్సీ తర్వాత జైలులో ఉండి ఎమ్మెల్సీ అయ్యారని రాయలసీమ పశ్చిమ నియోజకవర్గంలోని అన్ని పార్టీలు డీఎస్పీ రెడ్డి ఎమ్మెల్సీ కావడానికి సహకరించి కాంగ్రెస్ కు గుణపాఠం చెప్పారన్నారు. అటల్ బిహారీ వాజ్పాయ్, ఎల్ కె అద్వానీ లాంటి వారిని ఒప్పించి రాష్ట్రపతి కావడానికి తన వంతు ప్రయత్నం చేశారని తదనంతర కాలంలో కాంగ్రెస్ తో చేతులు కలిపి జనతా పార్టీ విచ్చిన్నానికి నీలం సంజీవరెడ్డి కారకులయ్యారన్నారు. డీఎస్పీ రెడ్డి అనంతపురం జిల్లాలో సంఘ విస్తృతి కోసం బాగా కృషి చేశారని, ఒక స్వయంసేవక్ రాజకీయాలలోకి వస్తే ఎంతటి ఆదర్శవంతంగా ఉండాలో చేసి చూపించారన్నారు. అందుకే అలాంటి వ్యక్తిని వరుసగా మూడుసార్లు ఎమ్మెల్సీ పదవి వరించిందని కొనియాడారు. విశాఖపట్నంలో వేదుల సత్యనారాయణ మూర్తి సంజయ్ గాంధీకి వ్యతిరేకంగా నినదించారని ఆ తర్వాత 19 నెలలు జైలు జీవితం గడిపారని, వేదుల సత్యనారాయణ మూర్తి వైద్య వృత్తిలో ఉచితంగా రోగులకు సేవలు అందించారన్నారు. స్వయంసేవకుడైన ప్రతి వ్యక్తి సమాజాన్ని గురించే ఆలోచిస్తాడని స్వార్థ బుద్ధితో వ్యవహరించడని పేర్కొన్నారు.







### డిఎస్పి రెడ్డి ఒక అజాతశత్రువు

ఈ సందర్భంగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆంధ్రప్రదేశ్ ప్రాంత కార్యకారిణి సభ్యులు యుగంధర్.జి మాట్లాడుతూ డాక్టర్ హెడ్గేవార్ 1925 లో హిందూ ఐక్యత కోసం స్థాపించిన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం 100 ఏళ్ళు పూర్తి చేసుకుని నేడు విశ్వవ్యాప్తమైందన్నారు. ఒకనాడు క్షేత్ర సంఘచాలక్ గా ఉన్న చిలుకూరి సుబ్రహ్మణ్య శాస్త్రి ఆదర్శవంతమైన జీవితాన్ని వివరించారు. స్వయంసేవక్ జీవితంలో చివరి దశలో ఉన్న దేశభక్తి మరచిపోడు అనే ఉదంతాన్ని చిలుకూరి వారు ఒక చక్కటి ఉదాహరణ అన్నారు. దేశవ్యాప్తంగా 3 వేల మంది ప్రచారకులు సంఘానికి ఉన్నారని, లక్షలాదిమంది గృహస్తు కార్యకర్తలతో సంఘం బలపడిందని తెలిపారు. డిఎస్పి రెడ్డి ఒక అజాతశత్రువని అందుకే అతనిని అన్ని పార్టీల వారు అభిమానించే వారన్నారు. మాజీ మంత్రి రఘువీరారెడ్డి పార్టీ వేరైనా డీఎస్పీ రెడ్డిని తన గురువుగా చెప్పుకునే వారన్నారు. దేశవ్యాప్తంగా సంఘంలో 1,60,000 ప్రాజెక్టులు నడుస్తున్నాయని, అన్ని దేశభక్తితో కూడి సేవాభావంతో పనిచేస్తాయన్నారు. ఆంగ్లేయులు సంఘాన్ని నిషేధించాలని, అదే బాటలో కాంగ్రెస్ పార్టీ పయనించిందన్నారు. ఎవరు ఎన్ని ఇబ్బందులు పెట్టినా సంఘం దేశ సేవను మానలేదన్నారు.

### సంఘ శాఖల వ్యాప్తికి కృషి

ఈ సందర్భంగా డాక్టర్ వడ్డి విజయ సారథి మాట్లాడుతూ మహారాష్ట్ర నుంచి వచ్చిన స్వయంసేవకులు మన రాష్ట్రంలో సంఘ శాఖలు ప్రారంభించారని, దత్తోపంత్ బంధిస్టే, గోపాల్ రావు ఠాకూర్, వంటి ప్రముఖులు తెలుగు ప్రాంతాలలో సంఘ వ్యాప్తికి కృషి చేశారన్నారు. వి ఎల్ దేశ్ ముఖ్ విజయవాడ పరిసర ప్రాంతాలలో, నరసింహం, ఎండి వై రామమూర్తి వంటి వారు సంఘ శాఖల వ్యాప్తికి కృషి చేశారన్నారు. విజయ సారథి డీఎస్పీ రెడ్డి తో కలిసి నాలుగు నెలలు ఎమర్జెన్సీ సమయంలో ఒకే జైలులో ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా డీఎస్పీ రెడ్డి కోడలు లక్ష్మీదేవి, గోపాల్ రావు ఠాకూర్ మెమోరియల్ ట్రస్ట్ సభ్యులు శ్రీ సత్యమూర్తి, అనంతపురం విభాగ్ సంఘచాలక్ హిమకర్ జీ వేదికపై ఉపన్యసించారు. ఈ కార్యక్రమంలో పలువురు సంఘ జేష్ట కార్యకర్తలు, భాజపా కార్యకర్తలు, పలువురు పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

---

## బాబా 100 వ జయంతోత్సవాలకు 6 మంది రాష్ట్ర మంత్రులతో కమిటీ

**పర్యాటక శాఖ తరపున రూ.10 కోట్లు**

**మునిసిపల్ శాఖ తరపున రూ.2 కోట్లు నిధులు మంజూరు**

**ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**

**శ్రీ సత్య సాయి ప్రతినిధి, అక్టోబర్ 30, (రిపబ్లిక్ న్యూస్):** శ్రీ శ్రీ శ్రీ భగవాన్ శ్రీ సత్య సాయిబాబా 100వ జయంతోత్సవాలను రాష్ట్ర పండుగగా గుర్తించాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి రాష్ట్ర అసెంబ్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,కూటమి ప్రభుత్వాన్ని కోరారు. ఎమ్మెల్యే పల్లె సింధూర కోరిన మేరకు కూటమి ప్రభుత్వం బాబా జయంతోత్సవాల ఏర్పాట్ల పర్యవేక్షణకు కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రుల కమిటీ ఏర్పాటు చేస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. అందులో భాగంగానే బాబా వేడుకల సందర్భంగా పట్టణ అభివృద్ధికి పర్యాటక తరపున నిధులు మంజూరు చేయాలని ఆమె ప్రత్యేకంగా తమ లేఖ ద్వారా నిధులు ఇవ్వాలని కోరడంతో ... రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ వెంటనే స్పందించి బాబా వేడుకలకు రూ.10 కోట్లు నిధులను కేటాయిస్తూ పర్యటకశాఖ ఈనెల 29న ఉత్తర్వులు జారీ చేశారు. అదేవిధంగా రాష్ట్ర మున్సిపల్ శాఖ ద్వారా పట్టణ మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు కేటాయించాలని ఆమె ఆ శాఖ మంత్రి నారాయణను కోరడంతో.... పురపాలక శాఖ మంత్రి వెంటనే స్పందించి రూ.2 కోట్లు నిధులు మంజూరు చేశారు. గత అసెంబ్లీ సమావేశాల్లో భగవాన్ శ్రీ సత్య సాయి జయంతోత్సవాలను ఘనంగా నిర్వహించాలని అందుకు ప్రత్యేక నిధులకు కేటాయిస్తూ ఏర్పాట్ల కోసం రాష్ట్ర మంత్రులతో కమిటీ ఏర్పాటు చేయాలని ఆమె విన్నపం మేరకు పుట్టపర్తి సాయి బాబా 100 వ జయంతోత్సవాల సందర్భంగా ఏర్పాట్ల పర్యవేక్షణకు రాష్ట్ర మంత్రులు అనగాని సత్యప్రసాద్ బాబా ఉత్సవాల కమిటీ చైర్మన్ గా ,పయ్యావుల కేశవ్, సత్యకుమార్ యాదవ్,కందుల దుర్గేష్ , సవిత,ఆనం రామనారాయణ రెడ్డిలను సభ్యులుగా నియమించింది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసింది. మంత్రులకమిటీ ఏర్పాటు పై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి,కూటమి ప్రభుత్వానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



---

## ప్రజా ఆత్మీయ సమావేశం పోస్టర్ ఆవిష్కరించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్



**అనంతపురం ప్రతినిధి, అక్టోబర్ 30, (రిపబ్లిక్ న్యూస్):**ఉమ్మడి శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గ కేంద్రంలోని సత్తెమ్మ గుడి కూడలిలో నవంబర్ 9న ప్రజా ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించనున్నారు. అందులో భాగంగా గురువారం ఎంజీఆర్ ఫంక్షన్ హాల్ లో ప్రజా ఆత్మీయ గోడపత్రికలను సామాజిక ఉద్యమ నాయకులు పోతుల సురేష్ తో కలిసి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ఆవిష్కరించారు.పుట్టపర్తి కేంద్రంగా ప్రజా ఆత్మీయ కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ పోతుల సునీత, సామాజిక ఉద్యమ నాయకులు పోతుల సురేష్ బిజెపిలో చేరిన సందర్భంగా నిర్వహించనున్నట్లు సామాజిక ఉద్యమ నాయకులు పోతుల సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా పోతుల సురేష్ మాట్లాడుతూ ఉమ్మడి సత్యసాయి జిల్లా పుట్టపర్తి కేంద్రంలో వచ్చేనెల నవంబర్ 9న భార్య ఎమ్మెల్సీ పోతుల సునీతతో కలిసి భారతీయ జనతా పార్టీలో చేరిన సందర్భంగా భారీ ఎత్తున కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఆయన తెలియజేశారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆత్మీయ సన్నిహితులు, స్నేహితులు, బిజెపి పార్టీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, ప్రత్యేకంగా పోతుల సురేష్ అభిమానులు భారీ సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా అధ్యక్షులు రాజేష్ , మాజీ శాసనసభ్యులు పార్థసారధి, రాష్ట్ర కార్యదర్శి సంధి రెడ్డి శ్రీనివాస్,యువ నాయకుడు వంశీ బిజెపి ప్రముఖులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

---

# కలెక్టర్, ఎస్పీలు భరోసా ఇవ్వలేరా?

**కూటమి పాలనలో కబ్జాల పర్వం**

**ఎవరికి వారు పంచాయితీలు చేసే దుస్థితి**

**ఎక్కడికక్కడ రేషన్, లిక్కర్ దందా**

**మాఫియాగా ఏర్పడ్డ ప్రజాప్రతినిధులు**

**బాధితులకు వైఎస్ఆర్సీపీ అండగా ఉంటుంది**

**వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి**



**అనంతపురం క్లాక్ టవర్, అక్టోబర్ 30,(రిపబ్లిక్ న్యూస్):** గతంలో ఎన్నడూ లేని విధంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జిల్లా వ్యాప్తంగా భూకబ్జాలు జరుగుతున్నాయని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. ఎప్పుడు, ఎవరు తమ స్థలాలను కబ్జా చేస్తారోనని ప్రజలు భయపడుతున్నారని.. కలెక్టర్, ఎస్పీలు బాధితులకు భరోసా ఇవ్వలేరా? అని ప్రశ్నించారు. గురువారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏడాదిన్నరగా సొంత ఆదాయం పెంచుకునే పనిలో ప్రజాప్రతినిధులు మునిగిపోయారన్నారు. జిల్లా కేంద్రంలోనే రేషన్, లిక్కర్ దందా జోరుగా సాగుతోందని తెలిపారు. ప్రజాప్రతినిధులే మాఫియాగా ఏర్పడ్డారన్నారు. ఎప్పుడు ఎవరి భూమి లాక్కుంటారోనని ప్రజలు భయపడే పరిస్థితి వచ్చిందన్నారు.

**ఎమ్మెల్యే అనుచరులే భూదందా**

అనంతపురంలో ఎమ్మెల్యే అనుచరులే భూదందాలకు పాల్పడుతున్నారని తెలిపారు. బుడగ జంగాలకు చెందిన భూములు, కృష్ణ ఇంగ్లిష్ మీడియం స్కూల్ యజమానులకు చెందిన భూములు లాక్కునే పరిస్థితి వచ్చిందన్నారు. సాయినగర్‌లో అధికార పార్టీకి చెందిన వాళ్లే నకిలీ రిజిస్ట్రేషన్ చేసుకుని స్థలం కాజేయాలని చూశారన్నారు. ఇదంతా ప్రణాళిక ప్రకారమే జరుగుతోందన్నారు. పాపంపేట భూముల విషయంలోనూ ఇలాంటిదే జరుగుతోందన్నారు. ఇనాం, శోత్రియం భూముల పేరుతో జీపీఏలు చేయించుకుని స్థలాలు ఆక్రమించే పరిస్థితి వచ్చిందన్నారు. చివరకు ‘మా దగ్గరకు రండి..పంచాయితీలు చేస్తాం’ అనే స్థాయిలో అధికార పార్టీ నేతలు ఉన్నారని తెలిపారు. గతంలో ఇళ్లు లేని వారికి స్థలాలు ఇస్తే వాటిని కూడా లాక్కుంటున్నారని తెలిపారు. శింగనమల నియోజకవర్గంలోని పసలూరు, అనంతపురంలోని చిన్మయనగర్‌లో స్థలాలను ఎమ్మెల్యే అనుచరులే ఆక్రమించుకుంటున్నారన్నారు. బాధితులు ఎవరికి వెళ్లి చెప్పినా పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. దోపిడీదారుల కంటే ప్రజాప్రతినిధులు బరితెగిస్తున్నారని తెలిపారు. చివరకు ప్రభుత్వ భూములను కూడా కబ్జా చేస్తున్నారని మండిపడ్డారు. రూపాయి రూపాయి కూడబెట్టుకుని ఎక్కడైనా భూములు కొంటే వాటిపై కూడా కన్నేస్తున్నారని తెలిపారు. ఎన్నికల్లో కోట్లు ఖర్చు పెట్టాం.. ఇప్పుడు సంపాదించుకుంటాం అనే రీతిలో ప్రజాప్రతినిధులు వెళ్తున్నారని తెలిపారు. అనంతపురంలో ఎక్కడ చూసినా మద్యం దందా సాగుతోందన్నారు. విచ్చలవిడిగా బెల్ట్ షాపులు వెలిశాయన్నారు. పగలు, రాత్రి తేడా లేకుండా మద్యం లభిస్తోందన్నారు. ప్రజాప్రతినిధుల ఆగడాలను కలిసికట్టుగా ఎదుర్కొని బాధితులకు వైఎస్ఆర్సీపీ అండగా నిలుస్తుందని తెలిపారు.

---

## భక్తి- ధర్మం మన సంస్కృతికి మూలాధారాలు

**ప్రజలే స్వయంగా దేవాలయాలు నిర్మించడం**

**సమాజానికి ఆదర్శం.... హరీష్ బాబు**



**శ్రీ సత్య సాయి ధర్మవరం, అక్టోబర్ 30,(రిపబ్లిక్ న్యూస్):** భక్తి, ధర్మం మన భారతీయ సంస్కృతిలో విడదీయరాని భాగాలు ప్రజలు స్వయంగా తమ సొంత స్థలంలో దేవాలయాలను నిర్మించడం వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపడుతుండడం ఎంతో అభినందనీయమని మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు పేర్కొన్నారు. ధర్మవరం రూరల్ మండలం తుమపర్తి కాలనీలో చింతకాయల లక్ష్మీదేవి, చింతకాయల లక్ష్మయ్య తమ సొంత స్థలంలో స్వీయ నిధులతో శ్రీకృష్ణ భగవానుని ఆలయ నిర్మాణం భూమి పూజ కార్యక్రమంలో హరీష్ బాబు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన సంస్కృతి దేవాలయాల చుట్టూ తిరుగుతూ ఎదిగిందన్నారు. ఆలయాలు కేవలం పూజాస్థలాలు మాత్రమే కాకుండా, ప్రజల ఆధ్యాత్మిక చైతన్యానికి కేంద్రబిందువులన్నారు. ఇలాంటి పవిత్ర కార్యాలకు వ్యక్తులు ముందుకు రావడం సమాజంలో ధార్మిక విలువలను బలపరుస్తుందన్నారు. హరీష్ బాబు చింతకాయల కుటుంబాన్ని అభినందిస్తూ దేవాలయ నిర్మాణం విజయవంతంగా పూర్తవ్వాలని శ్రీకృష్ణ భగవానుని ఆశీర్వాదాలు కోరుకున్నారు. కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

# రాయికల్ పట్టణం అభివృద్ధి చేసే నాయకులు లేరా?




**రాయికల్ పట్టణం, అక్టోబర్ 30, ( రిపబ్లిక్ న్యూస్)** పెరుగుతున్న జనాభాకు రాయికల్ పట్టణం వైశాల్యంలో పెరుగుతూ మండలంలోని పలు గ్రామాల వారు రాయికల్లో ఇండ్లు నిర్మించుకోవడం సామాన్యులకు అందుబాటులో లేని భూముల ధరలు రాయికల్ కు చెందిన వాళ్లు కూడా ఇంతవరకు భూమి లేనివారు ఎంతోమంది ఉన్నారు వారికి అందుబాటులో లేని భూముల ధరలు రియల్ ఎస్టేట్ వాళ్ళు ఇష్టం ఉన్నట్టు ధరలు పెంచడం ఆకాశాన్ని అ%శీ%టిన రియల్ ఎస్టేట్ ధరలు గతంలో గ్రామపంచాయతీ ఉన్నప్పుడు ఒక ఇల్లు నిర్మించాలంటే 25 నుండి 40 వేల వరకు గ్రామపంచాయతీ పర్మిషన్ తో ఇల్లు కట్టుకోవడం జరిగింది

40 వేల వరకు గ్రామపంచాయతీ చెల్లించడం ఉంటుండే కానీ ఇప్పుడు అధికారులు కౌన్సిలర్లు కలుపుకొని చైర్మన్ వరకు మొత్తం ఒక లక్ష 50000 రూపాయలు ఖర్చు కావచ్చు

అంటే మనుషులు ఉన్నది అంతే . అధికారులు వారే ప్రజా ప్రతినిధి అనేవారు మున్సిపల్ చైర్మన్ గా కౌన్సిలర్ రూపంలో అధికారులు లాలూచి తో ఇంత పెద్ద లక్షల 50,000 వరకు ఖర్చు పెట్టితేనే పర్మిషన్ మాత్రం వస్తాది అంటే ఇంత పెరిగింది అధికారులు చెప్తారు కాదండి అది మున్సిపాలిటీ నుండి చార్జీలు పెరుగుతున్నాయి కానీ గతంలో ?10 అయినా దాన్ని 12 రూపాయలు 15 రూపాయలు అంటే పర్వాలేదు కానీ పది రూపాయలు ఉన్నది ఇప్పుడు 100 రూపాయల లంచాలతో ఖర్చవుతుంది అందుకే ఎవరైనా అమ్మితే ఇల్లు కొనాలని ప్రజలు చూస్తున్నారు అభివృద్ధి కొరకు అయితే అధికారులు కౌన్సిలర్లు చైర్మన్ ఖర్చులు డబ్బులు ఇవ్వాలని మధ్యలో వస్తున్నారు ఏజెంట్లు కూడా పుట్టుకొచ్చారు మరి ఏం చేయడం ఇలా అయితే బాగుండదు

రాయికల్ మున్సిపల్ పేరు కోరుకున్న రాయికల్ లో ప్రభుత్వం స్థలము ఒక గుంట స్థలము కూడలేదు మన రాయికల్ లో నేను లీడర్ అనే వారు కానీ గ్రామానికి సౌకర్యం కొరకు చూచే వారు లేరు ఒక వ్యక్తి ఒక పని చేస్తే మరో వ్యక్తి ఇంకొక పనిని చేసి చూపించాలి కానీ ఒకరు చేస్తే వానికి పేరు వస్తది అనీ వేరే వ్యక్తి పనిని కాకుండా చేయడం మనలీడర్ల పని ఇలా కాకుండా అందరూ ఐక్యతతో రాయికల్ ను అభివృద్ధి కొరకు అందరూ లీడర్లు మరియు ప్రజలు ఐక్యతతో సహకరించగలరు మన మున్సిపల్ కు అనుకూలంగా ఉన్నది ఒక గు%శీ%టభూమి వున్నది అట్టి స్థలం ను అన్ని కులస్థులు ఉమ్మడి గా పరిష్కారం చేసుకొని కలెక్టర్ గారి కి ఒక లెటర్ పెట్టు కంటే బాగు%శీ%టదనికోరిక పద్మశాలి దాసరి గంగాధర్ అన్నారు పెరుగుతున్న జనాభాకు రాయికల్ పట్టణం వైశాల్యంలో పెరుగుతూ మండలంలోని పలు గ్రామాల వారు రాయికల్లో ఇండ్లు నిర్మించుకోవడం సామాన్యులకు అందుబాటులో లేని భూముల ధరలు రాయికల్ కు చెందిన వాళ్లు కూడా ఇంతవరకు భూమి లేనివారు ఎంతోమంది ఉన్నారు వారికి అందుబాటులో లేని భూముల ధరలు రియల్ ఎస్టేట్ వాళ్ళు ఇష్టం ఉన్నట్టు ధరలు పెంచడం ఆకాశాన్ని అ%శీ%టిన రియల్ ఎస్టేట్ ధరలు గతంలో గ్రామపంచాయతీ ఉన్నప్పుడు ఒక ఇల్లు నిర్మించాలంటే 25 నుండి 40 వేల వరకు గ్రామపంచాయతీ పర్మిషన్ తో ఇల్లు కట్టుకోవడం జరిగిందిఅని ప్రజలు అంటున్నారు

కేవలం 40 వేల వరకు గ్రామపంచాయతీకి చెల్లించడం ఉంటుండే కానీ ఇప్పుడు అధికారులు కౌన్సిలర్లు కలుపుకొని చైర్మన్ వరకు మొత్తం ఒక లక్ష 50000 రూపాయలు ఖర్చు అవుతుంది అని ప్రజలు అన్నారు

స్వంత పార్టీ వ్యక్తులను కూడా వదలని ఒక కాన్సిలర్వ్యున్నాడని మాజీ ఉపసర్పంచ్ అన్నారు

అంటే మనుషులు ఉన్నది అంతే . అధికారులు వారే ప్రజా ప్రతినిధి అనేవారు మున్సిపల్ చైర్మన్ గా కౌన్సిలర్ రూపంలో అధికారులు లాలూచి తో ఇంత పెద్ద లక్ష 50,000 వరకు ఖర్చు పెట్టితేనే పర్మిషన్ మాత్రం వస్తాది ఇంత పెరిగింది అని అధికారులు చెప్తారు అంటే అధికారులు ఇస్తానుసరముగాడబ్బులు వాసులు చేస్తున్నారు

కాదండి అది మున్సిపాలిటీ నుండి చార్జిలు పెరుగుతున్నాయి కానీ గతంలో ?10 అయినా దాన్ని 12 రూపాయలు 15 రూపాయలు అంటే పర్వాలేదు కానీ పది రూపాయలు ఉన్నది ఇప్పుడు 100 రూపాయల లంచాలతో ఖర్చవుతుంది అందుకే ఎవరైనా అమ్మితే ఇల్లు కొనాలని ప్రజలు చూస్తున్నారు అభివృద్ధి కొరకు అయితే అధికారులు కౌన్సిలర్లు చైర్మన్ ఖర్చులు డబ్బులు ఇవ్వాలని మధ్యలో వస్తున్నారు ఏజెంట్లు కూడా పుట్టుకొచ్చారు మరి ఏం చేయడం ఇలా అయితే ఎలా అని ప్రజలు ప్రశ్నించేకుంటున్నారు

రాయికల్ మున్సిపల్ పేరు పై కోరుకున్న ప్రభుత్వం స్థలము ఒక గుంట స్థలము కూడలేదు మన రాయికల్ లో నేను లీడర్ అనే వారు కానీ గ్రామానికి సౌకర్యం కొరకు చూచే వారు లేరు ఒక వ్యక్తి ఒక పని చేస్తే మరో వ్యక్తి ఇంకొక పనిని చేసి చూపించాలి కానీ ఒకరు చేస్తే వానికి పేరు వస్తది అనీ వేరే వ్యక్తి పనిని కాకుండా చేయడం మనలీడర్ల పని ఇలా కాకుండా అందరూ ఐక్యతతో రాయికల్ ను అభివృద్ధి కొరకు అందరూ లీడర్లు మరియు ప్రజలు ఐక్యతతో సహకరించగలరు మన మున్సిపల్ కు అనుకూలంగా ఉన్నది ఒక గు%శీ%టభూమి వున్నది అట్టి స్థలం ను అన్ని కులస్థులు ఉమ్మడి గా పరిష్కారం చేసుకొని కలెక్టర్ గారి కి ఒక లెటర్ పెట్టుకు%శీ%టే బాగు%శీ%టదని పద్మశాలి సంఘ ఉపాధ్యక్షుడు దాసరి గంగాధర్ అన్నారు

## పోలీస్ స్టేషన్లో విద్యార్థులతో పోలీసు అమరవీరుల వారోత్సవాలు





**గుత్తి అక్టోబర్ 30 (రిపబ్లిక్ న్యూస్)** అనంతపురం జిల్లా గుత్తి మండలం పోలీసుల అమరవీరుల వారోత్సవాలు గుత్తి పోలీస్ స్టేషన్లో మహర్షి ఈ ఎం హైస్కూల్ ఎన్సిసి విద్యార్థులతో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని ఎస్ ఐ సురేష్ బాబు నిర్వహించారు ఈ కార్యక్రమానికి మహర్షి స్కూల్ ఇంగ్లీష్ మీడియం విద్యార్థులను గుత్తి పోలీస్ స్టేషన్కు పిలిపించి ఇక్కడ పోలీస్ స్టేషన్ ఎలా ఉంటుంది ఇక్కడ కేస్ ఫైల్ ఎలా ఉంటాయి కంప్యూటర్లు తర్వాత పోలీసులు వాడే పిస్తొల్స్ విద్యార్థులకు దగ్గర్నుంచి చూసే వాటిపై అవగాహన కల్పించారు జరిగింది . దీనిపై ఎస్సై సురేష్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి మంచి చదువులు చదివి మంచి ఉద్యోగం సాధించి ప్రజల సేవ చేయడానికి విద్యార్థి దశ నుంచి మంచిగా చదువుకొని మంచి మార్కులతో పాస్ అయ్యి దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే నిర్మితం అవుతుందని తెలియజేశారు మంచి ఉద్యోగం పొంది మీరు మీ కుటుంబానికి దేశానికి మంచి పేరు తీసుకొస్తారని కోరుకుంటున్నాను ఈరోజు మిమ్మల్ని పిలిపించడానికి ముఖ్య కారణం పోలీస్ డ్యూటీ లో ఉండి చనిపోయిన వందల మంది త్యాగాలను గుర్తు చేసుకోవడానికి వారు త్యాగాలు వృధా పోకుండా వాళ్ళని ప్రతి సంవత్సరం గుర్తు చేసుకుంటూ వివిధ రూపాలలో సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని తెలియజేశారు

## పాలకొలన గ్రామంలో చిరుత పులి సంచారం కలకలం





**ఓర్వకల్ ప్రతినిధి, అక్టోబర్ 30, (రిపబ్లిక్ న్యూస్)** ఓర్వకల్లు మండలంలోని పాల కొలన గ్రామంలో చిరుత పులి సంచారం కలకలం రేపుతుంది, గురువారం గ్రామంలో చిరుత పులిని సంచారం చేయడంతో రైతులు గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, గత రెండు రోజుల నుండి సంచారం చేస్తుండడంతో గ్రామస్తులు పంట పొలాలకు వెళ్లేందుకు భయాందోళన కు గురవుతున్నారు గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని ఫారెస్ట్ అధికారులు స్పందించి చిరుతపులని బంధించి గ్రామస్తులకు రక్షణ కల్పించాలని గ్రామస్తులు కోరుచున్నారు

## సోమయాజుల పల్లె గ్రామం, రైతులను కూటమి ప్రభుత్వం ఆదుకోవాలి





**ఓర్వకల్లు ప్రతినిధి, అక్టోబర్ 30, (రిపబ్లిక్ న్యూస్)** గురువారం ఓర్వకల్లు మండలం సోమాజిల పల్లె గ్రామం,మా గ్రామంలో మొక్కజొన్న పంటలను క్షేత్ర స్థాయిలో పరిశీలించడం జరిగింది. ఇటీవల వచ్చిన వర్షాల కారణంగా పలు రైతుల పంటలకు తీవ్ర నష్టం జరిగింది.రైతుల సమస్యలను పరిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని, పంట నష్టానికి తగిన సహాయం అందించాలని, అలాగే రైతులలో అవగాహన కార్యక్రమాలు,నిర్వహించవలసిందిగా మనవి.రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, నీటిపారుదల, పంట సంరక్షణపై అవగాహన పొంది ఆర్థికంగా బలపడాలి.విద్యను అందించండి సాధికారత కల్పించండి, ప్రోత్సహించండి నిమగ్నం చేయండి.మల్లికార్జున్%JMI% నేషనల్ వర్కింగ్ గ్రూప్ సభ్యుడు,ఆంధ్రప్రదేశ్ ఫిషరీస్ 14 ఉప కులాల %JAC% ఉపాధ్యక్షుడు.

## మోడల్ స్కూల్ విద్యార్థి, క్విజ్ పోటీలో విజయం



**ఓర్వకల్ ప్రతినిధి, అక్టోబర్ 30, (రిపబ్లిక్ న్యూస్)** గురువారం నాడు,పాణ్యం నియోజకవర్గస్థాయిలో రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని కల్లూరు లో నిర్వహించిన క్విజ్ పోటీలో గె గెలుపొందిన మన ఓర్వకల్ మండలం మోడల్ స్కూల్ లో 9వ తరగతి చదువుతున్న చిన్నారి నహీదా సమరీన్ గెలుపొందడం జరిగింది.ఈ విద్యార్థిని నవంబర్ మాసంలో రాష్ట్రస్థాయిలో జరిగే గౌరవ విద్యాశాఖ మంత్రివర్యులు ఆధ్వర్యంలో నిర్వహించబడే %Mock% అసెంబ్లీ లో పాల్గొనే అవకాశం రావడం శుభ పరిణామం ఈ సందర్భంగా ఆ చిన్నారికి పాఠశాల ప్రధానోచార్యులు మరియు ఉపాధ్యాయులకు అభినందనలు మరియు ధన్యవాదాలు ఓంకార్ యాదవ్ద

## టిప్పర్, ఐచర్ డి- పలువురు గాయాలు.



**గుత్తి అక్టోబర్ 30 (రిపబ్లిక్ న్యూస్)** అనంతపురం జిల్లా గుత్తి పట్టణ చివర్లలోని కొత్తపేట గ్రామం వద్ద ఉన్న స్పందన ఫంక్షన్ హాల్ దగ్గర గుంతకల్ నుండి తాడిపత్రి రోడ్డుకు వెళ్ళు టిప్పర్ తాడిపత్రి నుండి గుత్తి లోకు వస్తున్న ఐచర్ ఒకదానికోటి ఎదురు బదులుగా ఢీకొనడంతో ఇరువురు డ్రైవర్లకు గాయాలు కావడంతో స్థానికులు గమనించి 108 అంబులెన్స్ వారిని గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగినదని వారి వివరాలు తెలియవలసి ఉంది. పోలీసులు సమాచారం అందడంతో వెంటనే స్పందించి ప్రమాదం జరిగిన స్థలాన్ని చేరుకొని ట్రాఫిక్ సమస్యలు లేకుండా ఢీకొన్న వాహనాలను పక్కకు తొలగించడం జరిగినది. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## కార్తీకమాస ఉత్సవాలకు బిసి రాజారెడ్డికి ఆహ్వానం.

**బనగానపల్లె అక్టోబర్ 30, (రిపబ్లిక్ న్యూస్):** బనగానపల్లె మండలం యాగంటి క్షేత్రంలోని శ్రీ యాగంటి ఉమామహేశ్వర వాసవి సేవా సంఘం , ఆర్యవైశ్య నిత్యాన్నసత్రము వారి ఆధ్వర్యంలో నిర్వహించే కార్తీక మాస ఉత్సవాలకు బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డిని ప్రత్యేకంగా ఆహ్వానించారు. నవంబర్ 5వ తేదీ కార్తీక పౌర్ణమి సందర్భంగా శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతము, కోటి దీపోత్సవం కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ



**అనంతపురం ఆత్మకూరు, అక్టోబర్ 30, (రిపబ్లిక్ న్యూస్)** రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాలలో గురువారం పరిటాల సునీతమ్మ సర్వ శిక్ష అభియాన్ నిధులతో నిర్మించిన కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాలలో శిలాఫలకం ఆవిష్కరించి, పూజలు చేసిన అనంతరం విద్యార్థుల చేత కంప్యూటర్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా పరిటాల సునీతమ్మ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత విద్యాభివృద్ధికి అధిక నిధులను ఖర్చు చేస్తుందని, పాఠశాలలో మౌలిక సదుపాయాల కోసం ప్రత్యేక నిధులను కేటాయించి విద్యాభివృద్ధికి తోడ్పడుతుందని ఆమె తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ కొరకు సర్వ శిక్ష అభియాన్ పథకం ద్వారా రూ. 18 లక్షల 50 వేల రూపాయలు నిధులను ఖర్చు చేస్తోందన్నారు. విద్యార్థుల సౌకర్యార్థం కావలసిన పాఠశాలల భవనాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. సర్వ శిక్ష అభియాన్ నిధులతో నిర్మించిన అదనపు భవనాలను ఆమె పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాల దాత - ప్రాణ దాత లావణ్య




**అనంతపురం వైద్యం, అక్టోబర్ 30,(రిపబ్లిక్ న్యూస్):** అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో సాధారణ ప్రసవం ద్వారా మగ బిడ్డకు జన్మనిచ్చింది. అనంత మదర్స్ మిల్క్ బ్యాంకు గురించి తనకు వివరించడంతో లావణ్య తన భర్త బి.నవీన్ కుమార్ తో కలసి అనంత మదర్స్ మిల్క్ బ్యాంకుకు వచ్చి ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో ఉన్నన్ని రోజులు తన పాలను అనంత మదర్స్ మిల్క్ బ్యాంకుకు దానం చేశారు. లావణ్య డిశ్చార్జ్ అయ్యి ఇంటికి వెళ్లిన తర్వాత కూడా తన తల్లి వరలక్ష్మి ప్రోత్సాహంతో తన ఇంటిలోనే తన పాలను సేకరించి 12 లీ. తల్లిపాలను అనంత మదర్స్ మిల్క్ బ్యాంకు కు అందించారు. నిరుపేద కుటుంబానికి చెందినటువంటి లావణ్య తన భర్త, తల్లి ప్రోత్సాహంతో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అనారోగ్యంతో అడ్మిట్ అయినటువంటి శిశువులు, నెలలు నిండకుండా పుట్టిన శిశువులు, పాలు లేనటువంటి శిశువులు, శిశు గృహ చిన్నారులు అందరూ ఆరోగ్యంగా ఉండాలనే ముఖ్య ఉద్దేశంతో తన బిడ్డకు పాలు ఇస్తూ మిగులు పాలను అనంత మదర్స్ మిల్క్ బ్యాంకుకు దానం చేయడం ద్వారా ఒక మహత్తరమైన కార్యక్రమంలో పాలు పంచుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గురువారం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి డిసిఎస్ఆర్ఎంఓ డా.జి.హేమలత న్యూట్రిషినిస్టు పల్లవి, రాధ మరుట్ల గ్రామంలోని లావణ్య నివాసానికి వెళ్లి తనను అభినందించి పాలను సేకరించారు. ఈ విషయంపై ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.కే.ఎల్. సుబ్రహ్మణ్యం ఎంతో గొప్ప ఔదార్యంతో తల్లిపాలను అనంత మదర్స్ మిల్క్ బ్యాంకుకు దానం చేసినటువంటి లావణ్యను అభినందించి కృతజ్ఞతలు తెలియజేశారు.

## బాగేపల్లిపై బాబురెడ్డిది ప్రత్యేక ముద్ర

### ఆయన దేహం ఎక్కడున్నా -ఆత్మ మాత్రం బాగేపల్లిపైనే ఉంటుంది

### సంతాపసభలో తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి



**అనంతపురం రూరల్, అక్టోబర్ 30, (రిపబ్లిక్ న్యూస్):** కర్నాటక కాంగ్రెస్ పార్టి సీనియర్ నాయకుడు మాజి మునిసిపల్ చైర్మన్, కోలార్ జిల్లా పరిషత్ మాజి ఫ్లోర్ లీడరు బాబురెడ్డి బాగేపల్లిలో ప్రత్యేకముద్ర వేసుకున్నాడని రాప్తాడు మాజి ఎమ్మెల్యే, నియోజకవర్గం సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి కొనియాడారు. గురువారం బాగేపల్లి నందు బాబురెడ్డి గారి సంతాపసభ ఏర్పాటు చేశారు. తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి హాజరై బాబురెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాబురెడ్డి ప్రజలకు చేసిన సేవలు శాస్వతంగా గుర్తుండి పోతాయని, ఆయన దేహం ఎక్కడున్నా ఆత్మ మాత్రం బాగేపల్లి మీద ఉంటుందన్నారు. ఆయన అనారోగ్యానికి గురైన చివరి రోజుల్లోనూ బాగేపల్లికి చెందిన పలు అంశాలు, పలువురి గురించి గుర్తు చేసుకున్నారు. చివరి దశలో అనంతపురం తీసుకెళ్లి పొరబాటు చేశామా? అనిపించిందని, చివరి 5 సంవత్సరాలు బాగేపల్లిలోనే గడిపి ఉంటే బాగుండేదన్నారు. కర్నాటక రాష్ట్ర రాజకీయాల్లో బాబురెడ్డి తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్నాడన్నారు. క్రమశిక్షణ, అందరినీ ఆదరించడం అనే అంశాలను ఆయన నుంచి నేర్చుకు న్నామని తెలియజేశారు. ఇక్కడే ఉండి చదువుకోవడం వల్ల బాగేపల్లి నియోజకవర్గంలో చాలామందితో నాకు పరిచయాలు న్నాయని, మా మామ భౌతికంగా లేక పోయినా ఆయన లోటును నావంతుగా భర్తీగా చేస్తానని ఇక్కడి ప్రజలు, నాయకులతో స్నేహబంధాలను కొనసాగిస్తానన్నారు.

# మెంథా తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న పంటలను పరిశీలించిన జెసి

## పంట నష్టం అంచనా కార్యక్రమాన్ని రేపటిలోగా పూర్తి చేయాలి -జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్



**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 30, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలో మెంథా తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న పంటలకు సంబంధించి గురువారం జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ చాగలమర్రి, ఆళ్లగడ్డ మండలాలలో పంట నష్టం అంచనా ప్రక్రియను ప్రారంభించారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ మాట్లాడుతూ....జిల్లాలో మెంథా తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న ప్రతి పంటలకు నష్టపరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. నంద్యాల జిల్లాలోని ప్రతి మండలంలో వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేసి పంట నష్టం అంచనాను రేపటిలోగా పూర్తిచేసి నివేదిక జిల్లా ఉన్నతాధికారులకు పంపాలన్నారు. పంట నష్టం అంచనాకు సంబంధించి ఒక్క రైతు కూడా మిస్ కాకుండా జాగ్రత్తగా పకడ్బందీగా కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. ఈ క్రాప్ బుకింగ్ ద్వారా పంట నష్టం అంచనా ఈజీగా నమోదు చేయవచ్చునని వ్యవసాయ అధికారులు ప్రతి రైతును సంప్రదించి ఆధార్ కార్డులు పరిశీలించి పంట నష్టం అంచనా కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. మెంథా తుఫాన్ ప్రభావంతో పంట దెబ్బతిన్న ప్రతి రైతుకు నష్టపరిహారం ఇవ్వడం జరుగుతుందని ఇందులో రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ చాగలమర్రి మండలంలోని పుట్లూరు, నేలంపాడు, మరియు ఆళ్లగడ్డ మండలంలోని మిట్టపల్లి గ్రామంలో తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న పంటలను పరిశీలించి సంబంధిత అధికారులకు పంట నష్టం అంచనా వేయడంలో తగు సూచనలు సలహాలు ఇస్తూ దిశ నిర్దేశం చేశారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ కింద రోగులకు అన్ని వైద్య సేవలు ఉచితంగా చేయాలి

## డిడిసి కమిటీ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ




**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 30, (రిపబ్లిక్ న్యూస్):**
డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ కింద రోగులకు అన్ని వైద్య సేవలు ఉచితంగా ఇవ్వాలనిజిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ జిల్లాలో ఉన్న అన్ని నెట్వర్క్ ఆసుపత్రులకు సూచించారు.గురువారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి చాంబర్ నందు డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ స్కీం గురించి వైద్యాధికారులతో డిడిసి(జిల్లా డిసిప్లైనరీ కమిటీ) సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. వెంకటరమణ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం వైద్య అభివృద్ధికి అధిక నిధులు ఖర్చు చేయడం జరుగుతుందని డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ కింద రోగులకు అన్ని వైద్య సేవలు ఉచితంగా చేయాలన్నారు.ఇకనుంచి ఎన్టీఆర్ వైద్య సేవ కింద రోగుల నుంచి ఎలాంటి డబ్బులు వసూలు చేయరాదని అన్ని వైద్య సేవలు ఉచితంగా చేయాలన్నారు. అలా చేయని యెడల పదింతల వరకు అపరాధ రుసు విధించడం తోపాటు ఆసుపత్రి లైసెన్సు రద్దు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.ఏ ఆసుపత్రులు అయితే గ్రీవెన్స్ ఉన్నాయో ఆ ఆసుపత్రులకు అపరాధ రుసుం విధించడం జరిగింది.ఇందులో ముఖ్యంగా కన్సల్టేషన్ చార్జీలు, ఇన్వెస్టిగేషన్ కు, ఎమర్జెన్సీ సేవలు పూర్తి ఉచితంగా అందించాలన్నారు.

ఈ సందర్భంగా ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యం వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ వైద్య సేవ కింద పెండింగ్లో ఉన్న బకాయిలను వెంటనే చెల్లించేటట్లు చూడాలని డిఎంహెచ్వోను కోరారు.ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డాక్టర్ ఓ.లలిత, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ వై.రూపేంద్ర నాథ్ రెడ్డి, జిల్లా మేనేజర్ ఆర్ శ్రీధర్ గ్రీవెన్స్ ఉన్న నెట్వర్క్ ఆసుపత్రుల యాజమాన్యం, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలోని ప్రతి ఇంటికి త్రాగునీరు అందించాలి

**అధికారుల సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ**

**వ్యవసాయానికి విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని ఆదేశం**

**సమావేశాలకు హాజరైయేటప్పుడు అన్ని వివరాలతో రావాలన్న ఎమ్మెల్యే సునీతమ్మ**




**అనంతపురం రాప్తాడు, అక్టోబర్ 30,(రిపబ్లిక్ న్యూస్):**
ఆత్మకూరు మండలంలో గ్రామాలలోని ప్రతి ఇంటికి త్రాగునీరు అందించేలా చూడాలని అధికారులను ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ఆదేశించారు. మండల కేంద్రంలోని సచివాలయం- 2 లో మండల స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మండలంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుపై చర్చించారు. గ్రామ పంచాయితీలలో నిధుల వివరాలు, వాటిని ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు చేశారన్న అంశాలపై చర్చించారు. అన్ని గ్రామాలకు త్రాగునీరు ఇవ్వాలనే సంకల్పంతో రూ. 90 కోట్ల నిధులతో గ్రామీణ నీటి సరఫరా శాఖ ఆధ్వర్యంలో జరుగుచున్న పనుల పురోగతిపై ఆరా తీశారు. ప్రతి గ్రామంలోనూ ప్రతి ఇంటికి త్రాగునీటి కొళాయి సౌకర్యం కల్పిస్తున్నట్లు చెప్పారు. గ్రామాల్లో ఎక్కడ కూడా నీటి సమస్య ఉండకూడదన్నారు. ఇల్లు లేని ప్రతి ఒక్కరూ ఇంటి కోసం దరఖాస్తు చేసుకోవాలని.. దరఖాస్తు గడువును పెంచాలని ప్రభుత్వాన్ని కోరుతామని ఆమె తెలిపారు. అందులో భాగంగానే ఇళ్ల నిర్మాణాలకయ్యే ఖర్చు మొత్తాన్ని కూడా పెంచాలని ప్రభుత్వాన్ని కోరినట్టు వివరించారు. తహసీల్దార్లు హౌసింగ్ లబ్ధిదారులకు ఆన్ లైన్ లో పొజిషన్ సర్టిఫికెట్లను త్వరగా వచ్చేలా చూడాలన్నారు. పంచాయతీ రాజ్ శాఖ పరిధిలో ఇప్పటిదాకా నిర్మించిన రోడ్లు, ప్రస్తుతం నిర్మిస్తున్న రోడ్లు, ఇంకా నిర్మించాల్సిన రోడ్ల గురించి.. వాటికి కావాల్సిన నిధుల గురించి చర్చించారు. ప్రస్తుతం జరుగతున్న పనులు వేగవంతం చేయాలని, చేపట్టాల్సిన పనులకు అంచనాలు సిద్ధం చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల నిర్వహణతో పాటు పిల్లలకు పౌష్టికారాన్ని సక్రమంగా అందించాలని, ఎలాంటి అవినీతికి అవకాశం లేకుండా చూడాలన్నారు. హంద్రీనీవా, పీఏబీఆర్ కాలువలు మండలంలో ప్రవహిస్తున్నందున.. రైతులు ఎక్కువగా వాణిజ్య పంటలతో పాటు ఇతర పంటలను సాగుచేస్తున్నారన్నారు. వారికి సకాలంలో విద్యుత్ కనెక్షన్లు, ట్రాన్స్ఫార్మర్లు మంజూరు చేసి మెరుగైన విద్యుత్తును అందించాలన్నారు. వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు, సబ్సిడీలు రైతులకు ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు. మండలంలో సుమారు 18 వేల ఎకరాల్లో వాణిజ్య ఇతర పంటలు సాగు చేస్తున్నారని... ఇందులో బొప్పాయి పంట, ఎక్కువగా వైరస్ బారిన పడుతోందన్నారు. దీనిపై రైతులకు శాస్త్రవేత్తలు, అధికారులు తగిన సూచనలు సలహాలు ఇచ్చి రైతులకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. హంద్రీనీవా, పీఏబీఆర్ కాలువల పరిధిలో ఆత్మకూరు మండలంలోని చెరువులతో పాటు లింక్ కాలువల ద్వారా అనంతపురం రూరల్ మండలంలోని చెరువులకు కూడా సాగునీరు ఇస్తున్నామని.. వేపచెర్ల సమీపంలోని గోపాలప్ప కుంటకు మీరు ఇచ్చేందుకు నివేదికలు తయారు చేసినట్లు తెలియజేశారు. కొందరు అధికారులు సరైన వివరాలతో సమావేశానికి రాకపోవడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోసారి ఇలాంటివి పునరావృతం కాకూడదని ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ తెలిపారు.

# బిజెపి అధ్యక్షులు పివిఎన్ మాధవ్ కు స్వాగతం పలికిన పల్లె కుటుంబ సభ్యులు





**అనంతపురం ప్రతినిధి, అక్టోబర్ 30, (రిపబ్లిక్ న్యూస్):**
పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాలలో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మ నిర్భార్ భారత్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పివిఎన్ మాధవ్ కు పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, కళాశాలల చైర్మన్ పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి ఘన స్వాగతం పలికారు. కళాశాలకు విచ్చేసిన అధ్యక్షులు మాధవ్ కు పల్లె సింధూర రెడ్డి, కిషోర్ రెడ్డి, పల్లె రఘునాథ్ రెడ్డి పుష్పగుచ్చం అందించి అపూర్వ స్వాగతం పలికారు. అనంతపురం శివారు ప్రాంతంలోని పీవీకేకే ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులతో నిర్వహించిన ఆత్మ నిర్భార్ భారత్ కార్యక్రమానికి అతిథులుగా రాష్ట్ర బిజెపి అధ్యక్షులు మాధవ్ తోపాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్, బిజెపి రాష్ట్ర కార్యదర్శి సంధి రెడ్డి శ్రీనివాసులు, బిజెపి రాష్ట్ర నాయకులు చిరంజీవి రెడ్డి, వంశీ హాజరయ్యారు. పివి కేకే ఇంజనీరింగ్ కళాశాల కాన్ఫరెన్స్ హాల్లో విద్యార్థులతో నిర్వహించిన సమావేశంలో అధ్యక్షులు మాధవ్ మాట్లాడుతూ ఆత్మ నిర్భార్ భారత్ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సంకల్పమన్నారు. విదేశీ వస్తువుల వాడకాన్ని తగ్గించి స్వదేశీ ఉత్పత్తుల వాడకాన్ని పెంచుకోవాలని సూచించారు. స్థానికంగా మనం ఉత్పత్తి చేసే పంటలు వస్తువులు వాటిని వాడాలని పేర్కొన్నారు.

**మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ**
భారతదేశం అన్ని మతాలను, కులాలను సమానత్వంగా గౌరవిస్తోందని పేర్కొన్నారు. భారత్ ప్రజాస్వామ్య చేసామన్నారు. భిన్నత్వంలో ఏకత్వం కలిగిన దేశం ఏదైనా ఉందంటే అందుకు భారతదేశమే ప్రత్యేక ఉదాహరణ అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు శరత్ కుమార్ రెడ్డి, వంశీధర్, అనంతపురం జిల్లా బిజెపి నాయకులు లలిత్ కుమార్, పీవీకే కే ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సుబ్బారావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం పివికేకే కళాశాల ఇంజనీరింగ్ కళాశాల తరఫున ప్రిన్సిపాల్ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ ను శాలువతో సత్కరించారు.

# మ్యాట్రిమోనియల్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండండి

## జిల్లా ఎస్పీ, విక్రాంత్ పాటిల్ ఐపియస్



**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 30)**
కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఇప్పటికే వివాహ సంబంధిత వెబ్సైట్లు, మొబైల్ యాప్స్ మరియు సోషల్ మీడియా వేదికల ద్వారా పెరుగుతున్న మ్యాట్రిమోనియల్ మోసాల సమస్య కర్నూలు పోలీసుల దృష్టికి వచ్చిందని తెలిపారు.ప్రేమ, వివాహ పేరుతో వ్యక్తిగత మరియు ఆర్థిక సమాచారం సంపాదించడానికి నేరగాళ్లు అమాయకుల నమ్మకాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆయనే హెచ్చరించారు.మోసగాళ్ల సాధారణ పద్ధతులు...నకిలీ పేర్లు, ఆకర్షణీయమైన ఫోటోలతో మ్యాట్రిమోనియల్ ప్రొఫైళ్లు సృష్టించడం.విదేశాల్లో ఉన్నట్లు చెప్పి, అత్యవసర పరిస్థితులను చూపించి డబ్బు అడగడం.పెళ్లికి ముందే భారీ మొత్తాల్లో డబ్బు డిమాండ్ చేయడం.నమ్మకాన్ని పొందిన తర్వాత వ్యక్తిగత/ఐడీ సమాచారాన్ని సేకరించడం.ప్రజల కోసం జిల్లా ఎస్పీ సూచనలు...వివాహ సంబంధ విషయాల్లో పూర్తిగా అప్రమత్తంగా ఉండండి.డబ్బు లేదా వ్యక్తిగత వివరాలు ఇవ్వక ముందు ఆ వ్యక్తి లేదా ప్రొఫైల్ వాస్తవికతను ఖచ్చితంగా పరిశీలించండి.సంబంధిత వ్యక్తి వివరాలను కుటుంబ సభ్యులతో పంచుకుని చర్చించండి.ఏవైనా అనుమానాస్పద చర్యలు గమనించిన వెంటనే స్థానిక పోలీసు స్టేషనుకు సమాచారమివ్వండి.సందేహాస్పద మ్యాట్రిమోనియల్ ప్రొఫైల్‌లు గుర్తించినప్పుడు వాటిని సంబంధిత మ్యాట్రిమోనల్ సైట్‌లో రిపోర్ట్ చేయండి.

# పంట నష్ట జాబితాను సిద్ధం చేయండి

**- జిల్లా కలెక్టర్ రాజకుమారి ఘనియా**

**దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించిన కలెక్టర్**



**బండి ఆత్మకూరు, అక్టోబర్ 30,( రిపబ్లిక్ న్యూస్):-** వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించి జాబితా సిద్ధం చేయాలని నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి ఘనియా ఆదేశించారు. గురువారం ఆమె మండలంలోని ఏ.కోడూరు, సంత జూటూరు గ్రామాల్లో పర్యటించి దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించారు. ఏ కోడూరు వద్ద జలదిగ్బంధంలో చిక్కుకున్న పంట పొలాలను పరిశీలించిన ఆమె అధైర్య పడద్దని రైతులకు సూచించారు. ఏ.కోడూరు వద్ద మద్దిలేరు వాగు వంతెనలో నీటి ప్రవాహం సాఫీగా వెళ్లకుండా అమృత్ మంచినీటి పథకం పైపులైనుతోపాటు అదే వంతెనపై పైపులైనుకు సమాన ఎత్తులో ఒక ప్రైవేట్ కంపెనీ నిర్వాహకులు గోడ నిర్మించడంతో నీటి సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందనీ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో చుట్టుపక్కల పంట పొలాలు ప్రతి ఏటా నీట మునిగి పంటలు దెబ్బతింటున్నాయని రైతులు వివరించారు. ఈ క్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ రైతుల ఇబ్బందులను గుర్తించామని పైర్లు దెబ్బతిని ఏ ఒక్క రైతు నష్టపోకుండా ఆదుకుంటామన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు పకడ్బందీగా జాబితా సిద్ధం చేయాలని ఆమె తెలిపారు. ఆమె వెంట రెవిన్యూ అధికారులు వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు ఉన్నారు.

# ఉపాధి పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలి



**ఓర్వకల్ ప్రతినిధి, అక్టోబర్ 30, (రిపబ్లిక్ న్యూస్)** గురువారం ,ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి నాగన్న , గురువారం ఓర్వకల్ ఎంపీడీవో కార్యాలయం లో ఇన్చార్జ్ ఎంపీడీవో వెంకటరామయ్య కి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి నాగన్న కెవిపిఎస్ మండల నాయకులు రామకృష్ణ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి పనులు నిలిపివేసి కూడా మూడు నాలుగు నెలలు అవుతున్నా పెండింగ్ బిళ్ళులను ఇవ్వకపోవడం సిగ్గుచేటు అయిన విషయమని ఆవేదన వ్యక్తం చేశారు వర్షాకాలం ముగ్గుసక ముందే పశ్చిమ ప్రాంతంలో వ్యవసాయ కార్మికులు సుదూర ప్రాంతాలు వలసలు ప్రారంభమయ్యాయని వీటిని నివారించి ఉన్న గ్రామాలలోనే ఉపాధి పనులు చూపించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందని విమర్శించారు ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వలసలపై దృష్టి సారించి తక్షణమే పెండింగ్ బిళ్లను విడుదల చేసి వలసలను నివారించి ఉన్న గ్రామాలలోనే ఉపాధి హామీ పనులను ప్రారంభించాలని డిమాండ్ చేశారు, లేని పక్షంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో కలవందలపాడు నాగేశ్వరావు,ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ

## పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి



**ఓర్వకల్ ప్రతినిధి, అక్టోబర్ 30, (రిపబ్లిక్ న్యూస్)**
ఈనెల 31 నా శుక్రవారం) సాయంత్రం 04.30గం.లకు మన ప్రియతమ నాయకులు పాణ్యం మాజీ ఎమ్మెల్యే %ు% వై.యస్.ఆర్.సి.పి. నంద్యాల జిల్లా అధ్యక్షులు శ్రీ కాటసాని రామభూపాల్ రెడ్డి గారు 19 వ వార్డు లోని 4%ష్ట్ర% క్లాస్ ఎంప్లాయిస్ కాలనీ ఆర్చ్ దగ్గర రాష్ట్రంలోని మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.కావున నియోజకవర్గ పరిధిలోని వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు ప్రజలందరూ ఈ కార్యక్రమం లో పాల్గొని మెడికల్ కాలేజీ ల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాలు చేసి మీ మద్దతు తెలుపవలసిందిగా కోరుతున్నాముకాటసాని రాంభూపాల్ రెడ్డి అభిమానులు వైసీపీ అభిమానులు విజయవంతం చేయాలని తెలియ చేశారు

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# పోక్సో కేసులన తగ్గిద్దాం

**బాలికల మిస్సింగ్ కేసులను తగ్గించాలి**

**తాండూర్ ఎస్సై మూడ్ అంబార్య మరియు షీ టీం ఇంచార్జ్ శేఖర్**





**తాండూరు అక్టోబర్ 30 (రిపబ్లిక్ న్యూస్)**
వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి ఆదేశాల ప్రకారం తాండూర్ ఎస్సై మూడ్ అంబార్య మరియు షీ టీం ఇంచార్జ్ శేఖర్ తో కలిసి గురువారం తాండూర్ లోని డాక్టర్ బీ. ఆర్. అంబేద్కర్ పారా మెడికల్ కళాశాల లో షీ టీం ప్రోగ్రాం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఫోక్సో కేసులు మరియు బాలికల మిస్సింగ్ కేసులను తగ్గించడం గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రాష్ట్రం లో మైనర్ బాలికలు సరైన అవగాహన లేక ఇళ్ళు, తల్లిదండ్రులను వదిలి వెళ్ళిపోవుచున్నారని అలాగే 18 సంవత్సరాల లోపు ఉన్నా బాలికలు తమంతట తాము వెళ్ళిపోయినా లేదా ఎవరైనా అపంహరించిన దానికి కారణమైన నేరస్థుడి పై పొక్సో కేసు నమోదు చేస్తారని మరియు బాల్య వివాహలు జరుగుతున్నా 1098 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాల్సిన బాధ్యత మనందరిదని తెలిపారు. మరియు మానవ అక్రమ రవాణా గురించి, 100 డయల్ గురించి సైబర్ క్రైమ్ నిరోధించాడం గురించి, అలాగే ఫోన్ వినియోగం గురించి మార్ఫింగ్ గురించి ఈ విధంగా పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాడు. అంతకుముందు కళాబృందం పాటల ద్వారా విద్యార్థులకు షీ టీం కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం విద్యార్థులు షీ టీం బృందం తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా ఉండండి

**ధాన్యం కొనుగోలు లో ప్రత్యేక శ్రద్ధ**

**జిల్లాలో ఇప్పటివరకు 10,530 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు**

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 30( రిపబ్లిక్ న్యూస్)**
ప్రతి సీజన్లో ధాన్యం కొనుగోళ్లకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని.. రైతులకి ఇబ్బందులు కలగకుండా యుద్ధ ప్రాతిపదికన ధాన్యం కొనుగోలు జరగాలని లిజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.
గురువారం హవేలీఘన్పూర్ మండలం శాలిపేట్ గ్రామంలోని ప్యాక్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తాసిల్దార్ తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో ఇప్పటివరకు జిల్లాలో 10, 530 మెట్రిక్ టన్నుల ధాన్యం. కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు ఆరుగాలం శ్రమించి రైతులు పండించిన పంట నష్టం కాకుండా... అధికారులు బాధ్యతాయుతంగా పనిచేసి...ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలన్నారు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే తేమ శాతం చూసి కొనుగోలు చేయాలనీ.... వర్షం వల్ల పూర్తిగా తడిసిన ధాన్యాన్ని వెంటనే బాయిల్డ్ రైస్ మిల్ లకు తరలించాలన్నారు వాతావరణ దృష్ట్యా....రైతులు కూడా తేమ శాతం వచ్చాక నే ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకరావాలాన్నారు
కొద్దిగా తడిసిన ధాన్యం అరబెట్టుకునేందుకు టార్పాలిన్ లను ఇచ్చి రైతులకు సహకరించాలన్నారు
నవంబర్ మొదటి వారం లో ఇంకా ఎక్కువ దాన్యం వచ్చే అవకాశం ఉంటుందని... ఈలోగా కేంద్రాలలో ఉన్న ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి స్థాయిలో... వేగవంతం గా జరగాలన్నారు
ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న క్రమంలో.... అధికారులు కూడా అంతే శ్రద్ధగా...బాధ్యతగా విధులు నిర్వహించాలని ఏమాత్రం నిర్లక్ష్యంగా ఉన్నా చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిపిఓ, స్పెషల్ ఆఫీసర్లు ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తూ పర్యవేక్షణ చేయాలని... ప్రతి కేంద్రంలో మూమెంట్ రిజిస్టర్ పక్కాగా నిర్వహణ జరిగేలా చూడాలన్నారు
అలాగే ప్రతి కేంద్రంలో ఫ్లెక్సీ పైన రాష్ట్ర, జిల్లా కంట్రోల్ రూమ్ నెంబర్లు తప్పక ప్రదర్శించాలన్నారు
ట్రాక్ షీట్ అప్డేషన్ ఎప్పటికప్పుడు జరగాలని...
... ప్రతి కేంద్రంలో కనీస మౌలిక వసతులు ఉండాలన్నారుజిల్లావ్యాప్తంగా ఏర్పాటుచేసిన అన్ని ధాన్యం కేంద్రాలలో... కొనుగోలు ప్రక్రియ సజావుగా జరగాలని రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకూడదని... ప్రాపర్ గా అన్ని ప్రక్రియల నిర్వహణ సరిగ్గా ఉండాలని... నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని కలెక్టర్ తెలిపారు
ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట హవేలీ ఘన్పూర్ తాసిల్దార్ సింధు రేణుక, రెవెన్యూ సిబ్బంది, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



# మిషన్ భగీరథ తాగునీటి సమస్యను త్వరితగతిన పునరుద్ధరించాలి

**పనిచేయని మోటార్లను వెంటనే రిపేరు చేయాలి**

**భవిష్యత్తులో మిషన్ భగీరథ తాగునీటి సమస్యలు పునరావృతం కాకుండా పటిష్ట కార్యచరణ చర్యలు చేపట్టాలి**

**మిషన్ భగీరథ అధికారులను ఆదేశించిన కలెక్టర్**





**మెదక్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 30( రిపబ్లిక్ న్యూస్)**
హవేలీ గన్పూర్ మండలం జక్కన్నపేట్ గ్రామంలోని మిషన్ భగీరథ పంప్ హౌస్ ను సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు ముందుగా జక్కన్నపేట ఇంటర్మీడియట్ పంప్ స్టేషన్లో పనిచేయని మోటార్లను పరిశీలించారు వెంటనే మరమ్మత్తులు చేసి సాధ్యమైనంత త్వరగా మిషన్ భగీరథ నీళ్లు 35 గ్రామాలకు పంపించాలని అప్పటి వరకు తాత్కాలికంగా లోకల్ సోర్సెస్ ద్వారా అన్ని గ్రామాలలో మంచినీళ్లు సరఫరా చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు పెద్దిరెడ్డి పేట నుండి జక్కన్నపేట ఇంటర్మీడియట్ పంప్ హౌస్ కి నీరు సరఫరా అవుతుందని, అక్కడినుండి 35 గ్రామాలకు నీటి సరఫరా జరుగుతుందని, 75 హెచ్పి మోటార్స్ రెండు కాలిపోవడం వల్ల గత వారం రోజుల నుండి నీటి సరఫరా నిలిచిపోయిందని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా గ్రామాల్లో ఉన్న నీటి వనరుల నుండి సరఫరా చేయడం జరుగుతుందని అన్నారు. యుద్ధ ప్రాతిపదికన మోటార్లు మరమ్మతులు చేయించి నీటి సరఫరాను పునరుద్ధరించాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. మోటార్ల మరమ్మత్తులకు సమయం పడుతున్న సందర్భంలో తాత్కాలిక మోటార్లు తెప్పించి బిగించి రేపు మధ్యాహ్నం వరకు నీరు సరఫరా చేయాలని కలెక్టర్ ఆదేశించారు. భవిష్యత్తులో జిల్లాలో మిషన్ భగీరథ త్రాగునీరు ప్రజలకు సరఫరా విషయంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా స్టాండ్ బై మోటార్లు ఉంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగభూషణం, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ నికిత, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# అల్లీపూర్లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్ లత



**రాయికల్ పట్టణం,అక్టోబర్ 30, ( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ రైతు ఉత్పత్తి దారుల కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్ శ్రీలత ఆమె వెంట ట్రెని డిప్యూటీ కలెక్టర్ కన్నం హరిణి, డి సి ఎస్ ఓ జితందర్ రెడ్డి డియం జితెంధర్,డిటిసిఎస్ఉమాపతి, జగిత్యాల తహసిల్దార్ వరంధన్, జగిత్యాల రూరల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ చిట్యాల భూమయ్య, రాయికల్ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ బద్ది దేవదాస్, ఫుడ్ ఇన్స పెక్టర్ రాజేందర్ రావు, జి పి ఓ మహేష్,చైర్మన్ అత్తినేని శంకర్, డైరెక్టర్ రత్నాకర్ రావు, సీఈఓ రాకేష్, రాజేష్ మరియు రైతులు పాల్గొన్నారు.

# రక్తదానం చేయడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి

**: జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ -పోలీస్ అమరవీరుల సంస్మరణ లో బాగంగా రక్తదాన శిబిరం**






**రాయికల్ పట్టణం, అక్టోబర్30,( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా పోలీస్ అమరవీరుల సంస్మరణ లో భాగంగా పోలీసు అమరవీరుల త్యాగలను స్మరిస్తూ ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ లో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. బ్లడ్ డొనేషన్ క్యాంప్ కు ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ హాజరుకావడం జరిగింది. ఈ సందర్భంగా డీఎస్పీ లు వెంకటరమణ ,రఘు చంధర్, వివిధ సర్కిళ్ల సి. ఐ లు, ఎస్సై లు మరియు పోలీస్ సిబ్బంది, యువత స్వచ్ఛంద రక్తదానం చేశారు సుమారు 200 యూనిట్ల బ్లడ్ ను సేకరించడం జరిగిందని రెడ్ క్రాస్ సొసైటీ తెలిపింది.
పోలీస్ అమరవీరుల సంస్మరణలో భాగంగా ప్రతీ సంవత్సరం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాకు నిర్వహిస్తున్నామన్నారు. పోలీస్ అమరవీరులను ఎప్పటికీ మర్చిపోకుండా,నిత్యం గుర్తు చేసుకోవడానికి జిల్లాలో పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. పోలీసులు చేపడుతున్న ఇట్టి కార్యక్రమాలకు యువత నుండి అనూహ్య స్పందన రావడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ప్రతీ మూడు నెలలకు ఒకసారి ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం ద్వారా తాజాగా శరీరంలోకి కొత్త రక్తం ఉత్పత్తి అయ్యి ఆరోగ్యంగా ఉంటామని సూచించారు. కావున ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడటానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ యొక్క రక్తదాన శిబిరంలో పాల్గొని బ్లడ్ డొనేట్ చేసిన ప్రతి ఒక్కరికి పోలీస్ శాఖ తరపున అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు వెంకటరమణ ,రఘు చందర్, డాక్టర్ దీపిక, ఇండియన్ రెడ్ క్రాస్ సోసైటీ సిరిసిల్ల శ్రీనివాస్, ఎస్ బి ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు సైదులు, వేణు,సి.ఐ లు రామ్ నరసింహ రెడ్డి, రవి, కరుణాకర్, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, యువత పాల్గొన్నారు.

# చెర్ల కొండాపూర్ కు బస్సును పునరుద్ధరించండి

**- --చేర్ల కొండాపూర్ మాజీ సర్పంచ్ అల్లకొండ సుదర్శన్**





**రాయికల్ పట్టణం,అక్టోబర్ 30, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ మండలం చేర్ల కొండాపూర్ కు బస్సును పునరుద్ధరించాలని చెర్ల కొండాపూర్ మాజీ సర్పంచ్ అల్లాకొండ సుదర్శన్ జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కి ఇచ్చిన వినతి పత్రంలో కోరారు గతంలో కొరుట్ల డిపో నుండి రాయికల్ మీదుగా చేర్ల కొండాపూర్కు బస్సు ప్రొద్దున ఒక ట్రిప్పు సాయంత్రం ఐదు గంటలకు ఒక ట్రిప్పు బస్సు నడిచేది అట్టి బస్సును కరోనా నుండి బంద్ చేయడం జరిగింది చెర్ల కొండాపూర్ కు రవాణా సౌకర్యం ఉండి బస్సు లేక సామాన్య జనం ఇబ్బందులు పడుతున్నారు తప్పనిసరి చెర్ల కొండాపూర్ కు బస్స్ వేయాలని జగిత్యాల డిపో మేనేజర్ కోరుట్ల డిపో మేనేజర్లను ప్రజల పక్షాన మాజీ సర్పంచ్ అల్లాకొండ సుదర్శన్ రాయికల్ మాజీ మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ డాక్టర్ పిప్పోజి మహేందర్ బాబు కోరారుద

# టీటీడీ ఈవో అనిల్ సింగాల్ ని కలిసిన శ్రీశైలం చైర్మన్ పోతు గుంట రమేష్ నాయుడు



**అక్టోబర్ 30, శ్రీశైలం (రిపబ్లిక్ న్యూస్):**
తిరుమలలో తిరుమల తిరుపతి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అనిల్ సింఘాల్ గారిని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి స్వామివారి వస్త్రము ప్రసాదము అందజేయడం జరిగింది అనంతరం దోర్నాల వద్ద భక్తులకు యాత్రికుల కోసం తిరుమల తిరుపతి ద్వారా ఒక వసతి సముదాయము డార్మెటరీ నిర్మించాలని అలాగే శ్రీశైలంలో కూడా టీటీడీ వసతి సముదాయాన్ని నిర్మించాలని వారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది వారు వెంటనే సానుకూలంగా స్పందించి చేస్తామని చెప్పడం జరిగింది టిటిడి తరఫున టీటీడీ బోర్డు మెంబర్ భాను ప్రకాష్ రెడ్డి గారిని వెళ్లి పరిశీలించి ఎన్ని గదులు అవసరము చెప్పమని వారికి చెప్పడం జరిగింది టిటిడి పాలకమండలి సభ్యుడు భాను ప్రకాష్ రెడ్డి పది రోజుల్లో శ్రీశైలం దర్శనానికి వచ్చి ఈ వసతి సముదాయాల గురించి పరిశీలించి ఈవో గారికి పూర్తిస్థాయిలో నివేదిక అందజేస్తానని వారు చెప్పడం జరిగింది ఈ సందర్భంగా శ్రీశైలం దేవస్థానం ధర్మకర్తల్లి మండలి చైర్మన్ పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ అడిగిన వెంటనే ఈవో గారు సానుకూలంగా స్పందించి ఖచ్చితంగా వసతి గదుల సముదాయం నిర్మిస్తామని చెప్పినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు అని అన్నారు ఈ కార్యక్రమంలో ఈవో గారితో పాటు టీటీడీ ధర్మకర్తల మండలి సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి గారు కూడా పాల్గొన్నారు

# 4వ వార్డు కాకులయ్య వీధిలో గుంటలు నీటి నిల్వ సమస్య


**- ప్రజలు అధికారుల చర్య కోరుతున్నారు**



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ అక్టోబర్30 (రిపబ్లిక్ న్యూస్)**4వ వార్డు పరిధిలోని కాకులయ్య వీధిలో, పిరమిడ్ యోగా సెంటర్ వద్ద సందు చివరలో గోతులు ఏర్పడి ప్రతి సారి వర్షం పడినప్పుడు అక్కడ నీరు నిలిచి అసహ్యంగా మారుతోంది. నిల్వ నీటి వలన దోమలు విపరీతంగా పెరిగి, స్థానిక ప్రజలకు ఆరోగ్య సమస్యలు కలుగుతున్నాయి. ఈ సమస్యను పలుమార్లు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఇంకా పరిష్కారం లభించలేదు. ప్రజలు ఇప్పుడు ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, మున్సిపల్ చైర్పర్సన్ కృష్ణకుమారి మరియు మున్సిపల్ కమిషనర్ లోవరాజు లకు తమ సమస్యపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రజలు చెబుతున్నట్లుగా, "ప్రతి వర్షం తర్వాత ఈ ప్రాంతం చెరువులా మారుతోంది. దుర్వాసనతో పాటు దోమలు విపరీతంగా పెరుగుతున్నాయి. మాకు చిన్న పిల్లలు, వృద్ధులు ఉన్నారు ు ఇది చాలా ప్రమాదకరంగా ఉంది" అని పేర్కొన్నారు. ప్రజల ఆవేదనకు స్పందించి అధికారులు గోతులు పూడ్చి, సరైన డ్రైనేజ్ ఏర్పాట్లు చేసి, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని 4వ వార్డు ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# గీత కోళ్ల ఫారం పైన చర్యలు ఎక్కడ

**-స్థానికుల డిమాండ్**



**ఆందోల్ ప్రతినిధి అక్టోబర్ 30( రిపబ్లిక్ న్యూస్)**
అందోల్ మండల పరిధిలో అల్మాయిపేట శివారులో ఉన్న గీతా కోళ్ల పరిశ్రమ పై చర్యలు తీసుకోరా? అధికారుల నిర్లక్ష్యం కారణంగా సంవత్సర కాలంగా గీతా పరిశ్రమపై చర్యలు తీసుకోకుండా అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నాడు. 2024 డిసెంబర్ నెలలో అప్పటి ట్రైనింగ్ కలెక్టర్ మనోజ్ కోళ్ల పరిశ్రమలు సందర్శించి ఈ కోళ్ల పరిశ్రమపై సరైన నివేదికను ఇరిగేషన్ మరియు పంచాయతీరాజ్ అధికారులు కలిసి రెవెన్యూ అధికారులకు రిపోర్ట్ ఇచ్చి ఈ పరిశ్రమపై చర్యలు తీసుకోవడం కోసం అధికారులు రిపోర్ట్స్ సిద్ధం చేయాలని చెప్పి నప్పటికిని ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. ఈ విషయమై 25 సంవత్సరం అక్టోబర్ నెలలో కలెక్టర్ గారికి కంప్లెయింట్ చేస్తే ఇరిగేషన్ అధికారులకు లెటర్ ఇవ్వడం జరిగింది. ఇరిగేషన్ అధికారులు ఈ విషయమై మేము రిపోర్టును అందోల్ మండల తాసిల్దార్ గారికి ఇచ్చినాము అన్నారు. పరిశ్రమపై చర్యలు తీసుకునే అధికారం తాసిల్దారు గారికి ఉంటుంది కావున మీరు వెళ్లి ఆయనను అడగండి అన్నారు. ఈ విషయంపై తాసిల్దార్ గారిని అడిగితే తీసుకుంటామని కాలయాపన చేస్తున్నారు. కావున కలెక్టర్ గారు స్పందించి (ఎఫ్ టి ఎల్ )( బఫర్) పరిధిలో ఉన్న గీతా కోళ్ల పరిశ్రమ పై చర్యలు తీసుకో